

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

**విలేకరులు కావలెను**
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9182 474 575

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | శుక్రవారం | 07.11.2025 | సంపుటి : 2 | సంచిక :273 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Friday | 07.11.2025 | volume : 2 | Issue : 273 | Pages : 8 | Cost : 2/- |





# వందేమాతరానికి 150 ఏళ్లు

### ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు
### నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 6 : జాతీయ గీతం వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి

-మిగతా 2 లో..



02

## తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్

ఆనాటి నియామకాలు చెల్లవంటూ హైకోర్టు తీర్పు

# చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య



సంగారెడ్డి,నవంబర్6: అనేక మంది అనేక రకాల వ్యాధులతో, మానసిక ఇబ్బందులతో చనిపోతుంటారు. ఆరోగ్యం బాగాలేక, లైఫ్ ఫెయిల్యూర్ కావడం, డిప్రెషన్, లోన్ల ఒత్తిడి వంటి కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతు న్నారు. కానీ ఇందుకు భిన్నంగా తాజాగా జరిగిన ఓ ఘటన తీవ్రంగా కలిచివే స్తోంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు, ఫైనాన్సియల్ సమస్యలు, లైఫ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు లేకపోయినా ఆమె చనిపోయింది. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసిన సూసైడ్ నోట్ ఒక్కసారిగా షాక్ కు గురి చేస్తోంది. ఇలా కూడా చనిపోతారా? వామ్మో అంటూ ఈ విషయం తెలుసుకున్నవారు ఆశ్చర్యానికి గురవుతున్నారు.సంగారెడ్డిలో జరిగిన ఈ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది. ఓ మహిళ అనూహ్యంగా మరణించిన ఘటన సంగారెడ్డి జిల్లాలో జరిగింది.

# చిన్న ఏమరపాటు కూడా పనికిరాదు

### జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

### ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి
### ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి
### బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి
### మంత్రులు, పార్టీ నేతలకు సిఎం దిశా నిర్దేశం



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెజ్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు.

హైదరాబాద్, నవంబర్ 6 : ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో

-మిగతా 2 లో..

## నేటి కేబినేట్ భేటీ వాయిదా

తిరిగి 12న జరపాలని నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 6 : నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు

-మిగతా 2 లో..

# జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి శూన్యం

### ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది
### ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్
### ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే..మరి హిందువులో
### మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు.



హైదరాబాద్, నవంబర్ 6 : కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్

-మిగతా 2 లో..




## ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సిందే

కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి
మమ్దానీ విజయం జీర్ణించుకోలేక పోతున్న ట్రంప్



## తీరెండో 'సరోగసీ' బిడ్డపై సమీక్షించనున్న సుప్రీం



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### మూడ్రోజుల పాటు మందు బంద్

హైదరాబాద్, నవంబర్ 6 :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి

2



# బీజేపీకి 10వేల ఓట్లు కూడా రావు

### మంత్రి పొన్నం సవాల్

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే.. మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు. 25 వేల ఓట్లు బీజేపీ అభ్యర్థికి రాకపోతే.. తాను చెప్పింది చేయడానికి కిషన్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు.

హైదరాబాద్, నవంబర్ 6 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పదివేల లోపే బీజేపీకి ఓట్లు వస్తాయని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

-మిగతా 2 లో..

# పోలింగ్ ప్రశాంతం

### బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

### డిప్యూటి సిఎం సిన్హా కారుపై దాడి

దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

పాట్నా,నవంబర్6 : నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి

-మిగతా 2 లో..



# నేటి కేబినేట్ భేటీ వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్‌లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

# గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడలో ప్రచారంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరఫున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్షన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు. మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఈ శాసనసభ నియోజకవర్గంలో కూడా మీ పార్లమెంట్ పరిధిలోకే వస్తది. మరి నా చాలెంజ్ కు కిషన్ రెడ్డి సిద్ధమా?. ప్రజల స్పందన చూస్తే కచ్చితంగా మెజారిటీతోనే జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం' అని మంత్రి పొన్నం ధీమా వ్యక్తం చేశారు.




# తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్

**హైదరాబాద్, నవంబర్ 6 :** తెలంగాణ యూనివర్సిటీలో 2012 నాటి నియామకా లు చెల్లవని హైకోర్టు తన తుది తీర్పులో స్పష్టం చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికేషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపి.. ఈ తీర్పును వెలువరించింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు.. తమ ఉద్యోగాలను కోల్పోయిన ట్లు అవుతుంది. అయితే కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకో వచ్చంటూ తెలంగాణ యూనివర్సిటీకి ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. 2012లో 91 పోస్టులకు తెలంగాణ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012లో విడుదలైన సదరు నోటిఫికేషన్‌లో చేర్చాల్సిన పోస్టులు చేర్చక పోవడం.. అలాగే చేర్చకూడని పోస్టులు చేర్చారంటూ పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నేపథ్యంలో దాఖలపై పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం తన తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు.. స్జబెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

# ప్రైవేట్ సంస్థల కార్యకలాపాలపై నియంత్రణ

## హైకోర్టులో కర్నాటక సర్కారుకు ఎదురుదెబ్బ

**బెంగళూరు, నవంబర్ 6 :** కర్నాటక హైకోర్టులో సిద్ధరామయ్య సర్కారుకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేట్ సంస్థల కార్యాకలాపాలను పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై గతంలో హైకోర్టు ధార్వాడ్ సింగిల్ జడ్జి బెంచ్ స్టే ఇచ్చింది. సింగిల్ జడ్జి నిర్ణయాన్ని ప్రభుత్వం సవాల్ చేసింది. స్టే విషయంలో అదే బెంచ్‌కు వెళ్లాలని న్యాయమూర్తులు ఎస్‌జీ పండిట్, గీతా కేబీలతో కూడిన డివిజన్ బెంచ్ ప్రభుత్వానికి సూచించింది. అయితే, సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ప్రాంగణాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని.. నిర్వహించే ముందు ప్రైవేటు సంస్థలు పరిపాలనా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా కార్యక్రమం, ఊరేగింపు భారత జాతీయ చట్టం నిబంధనల ప్రకారం చట్టవిరుద్ధమని పేర్కొంది. ఈ ఉత్తర్వులు ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా చేసుకున్నట్లుగా ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆర్ఎస్ఎస్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ.. ఉత్తర్వుల్లోని నిబంధనలు ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు, మార్చ్‌లపై ప్రభావం చూపే ఉద్దేశంతో ఉన్నాయని విమర్శలు వచ్చాయి. ఈ ఉత్తర్వులను పునస్చైతన్య సేవా సమస్త అనే సంస్థ ధార్వాడ్ హైకోర్టు బెంచ్‌లో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన సింగిల్ బెంచ్ జడ్జి ప్రభుత్వ ఉత్తర్వులపై మధ్యంతర స్టే ఇచ్చింది. అయితే, ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణ సందర్భంగా.. ప్రజలంతా కలిసి కవాతు చేయాలనుకుంటే.. దాన్ని ఆపొచ్చా? అంటూ బెంచ్ ప్రశ్నించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై దిసభ్య ధర్మాసనం అప్పీల్ దాఖలు చేసేందుకు సింగిల్ జడ్జి న్యాయమూర్తిని ఆశ్రయించాలని సూచించింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ శెట్టి వాదనలు వినిపిస్తూ.. ఈ ఉత్తర్వు ర్యాలీలు, ఊరేగింపులు వంటి వ్యవస్థీకృత కార్యక్రమాలకు వర్తిస్తుందని, అనధికారిక సమావేశాలకు కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నిరసనలను ఫ్రీడమ్ పార్క్‌కు, క్రీడా కార్యక్రమాలను కంఠీరవ స్టేడియానికి పరిమితం చేసిందని పేర్కొన్నారు. పునశ్చేతన సేవా సంస్థ, వీ కేర్ ఫౌండేషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అశోక్ హర్నహళ్లి వాదనలు వినిపిస్తూ.. క్రికెట్ ఆడే జట్టు సైతం ప్రతిరోజూ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇరువర్గాల వాదనలు విన్ని సింగిల్ ధర్మాసనం ప్రభుత్వం అప్పీల్‌ను తోసిపుచ్చింది. ఈ అంశంపై మరోసారి ఈ నెల 17న ధార్వాడ్ బెంచ్ విచారణ జరుపనున్నది.

# జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

(మొదటిపేజీ తరువాయి)

రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్ లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్ లలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది. ఇక్కడ 2009 లో 52.76శాతం , 2014లో 50.18, 2018లో 45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం. దీంతో పాటు బస్తీల వారీగా పరిస్థితిని కూడా సీఎం సమీక్షించినట్టు తెలుస్తోంది.



# బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్





కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

# మూడ్రోజుల పాటు మందు బంద్

(మొదటిపేజీ తరువాయి)

లెక్కింపు పూర్తయ్యే వరకు, అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951లోని సెక్షన్ 135-ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.




# అసెంబ్లీకే రాని కేసీఆర్..

## రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తారు?

(మొదటిపేజీ తరువాయి)

భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుందని ఆరోపించారు. కేటీఆర్ తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆయన సోదరి కవిత అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. మొదటి ఐదేళ్లు కాళేశ్వరం పేరిట, ఆ తర్వాత ధరణి పేరుతో భారత రాష్ట్ర సమితి రాష్ట్రాన్ని దోచుకుందన్నారు. ఆ సొమ్ము పంచుకునే విషయంలోనే కల్వకుంట్ల కుటుంబంలో వాటాల పంచాయతీ నడుస్తుందని విమర్శించారు. కేటీఆర్ సెంటిమెంట్ మాటలు నమ్మి మోసపోతే.. ఆ తరువాత గోస పడతారని, ప్రజలు ఆలోచించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. అంతా కలిసి సమష్టిగా ఇక్కడ అభివృద్ధి చేయాలని నిర్ణయించామని వెల్లడించారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్ళు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# వందేమాతరానికి 150 ఏళ్లు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం వందేమాతరం 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల ఆనందమఠ్‌లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో బంగదర్శన్ అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

# లారీని ఢీకొన్న బైక్

## ఇద్దరు యువకుల దుర్మరణం

**బాపట్ల, నవంబర్ 6 :** బాపట్ల జిల్లా కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణంలోని గడియార స్తంభం కూడలిలో వేగంగా వెళ్తున్న బైక్.. లారీని ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో ఒకరు గుంటూరు జిల్లా కొరిటపాడుకు చెందిన 21 ఏళ్ల షేక్ రిజ్వాన్ కాగా, మరొకరు 21 ఏళ్ల చింతల నానిగా గుర్తించారు. తొలుత ఇద్దరు యువకులు సరదాగా స్థానిక సూర్యలంక బీచ్‌కు వెళ్లారు. మూసివేశారని తెలియడంతో గుంటూరు వైపునకు పయనమయ్యారు. ఇంతలో చీరాల నుంచి గుంటూరు వైపు వెళ్తున్న లారీని బలంగా ఢీకొట్టింది బైక్. ఈ ఘటనలో బైక్‌పైనున్న ఇద్దరు యువకులు ఒక్కసారిగా ఎగిరిపడి.. అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాద ఘటనకు సంబంధించిన దృశ్యాలు స్థానిక సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# విద్యాసంస్థల సమాఖ్యకు ఎదురుదెబ్బ

## 8న సభకు పోలీసుల అనుమతి నిరాకరణ

**హైదరాబాద్, నవంబర్ 6 :** ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 8న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన స్వాంతన మహాసభకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. సరూర్‌నగర్, ఉప్పల్, పరేడ్‌గ్రౌండ్ మైదానాల్లోనూ సభలకు అనుమతి నిరాకరించగా.. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి సభలను అనుమతించడం లేదని.. ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించినట్లు తెలిపింది. దీనిపై సమాఖ్య ఈసీ మెంబర్స్ ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఉదయం హైకోర్టు ఈ అంశంపై అత్యవసర విచారణ జరుపనున్నది. ఎల్‌బీ స్టేడియంలో కాకపోతే సికింద్రాబాద్, ఉప్పల్, సరూర్‌నగర్ స్టేడియాల్లో సభను నిర్వహించుకునేందుకు అవకాశం ఇవ్వాలని పోలీసులను కోరగా.. అనుమతి నిరాకరించారు. 8వ తేదీన అధ్యాపకుల స్వాంతన సభను బండ్లగూడలోని అరోరా ఇంజినీరింగ్ క్యాంపస్‌కి మార్చాలని నిర్ణయించారు. శుక్రవారం హైకోర్టు ఇచ్చే తీర్పును బట్టి మహాసభను ఎక్కడ నిర్వహించాలనేది ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య నిర్ణయించనున్నది. తాజా పరిణామాల నేపథ్యంలో ఈ నెల 11న తలపెట్టిన విద్యార్థుల మహార్యాలీని 15వ తేదీకి వాయిదా వేసినట్లు ఈసీ కోర్ కమిటీ సభ్యులు వెల్లడించారు.

# ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ యాదికి వచ్చాడా?

- రేవంత్ ఎన్టీఆర్ విగ్రహ ప్రకటనపై మండిపడ్డ బిఆర్ఎస్
- గోపీనాథ్ అసలు సిసలు ఎన్టీఆర్ అభిమాని అన్న పువ్వాడ, నామా




**హైదరాబాద్, నవంబర్ 6 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రావడంతోనే ఎన్టీఆర్ విగ్రహం పేరిట సీఎం రేవంత్ రెడ్డి హడావుడి చేస్తున్నాడని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావుతో కలిసి పువ్వాడ అజయ్ మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ పట్ల మాగంటి గోపినాథ్ ఎంత విశ్వాసంగా ఉన్నారో.. కేసీఆర్ పట్ల అంత కంటే ఎక్కువగా ఉన్నారు. తనను పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారని అయినా చివరివరకు కేసీఆర్‌తోనే ఉంటానని వారికి చెప్పానని గోపినాథ్ అన్నారు. గోపినాథ్ చనిపోయినపుడు కేసీఆర్ తన సొంత కుటుంబ సభ్యుడు కోల్పోతే ఎంత భాధపడుతారో అంత భాధ పడ్డారు. మాగంటి సునీత కన్నీళ్లను కూడా మంత్రులు వెటకారం చేసేలా మాట్లాడడాన్ని ప్రపంచం అంతా చూసింది. ఒక ఆడబిడ్డపై అంత నీచంగా మాట్లాడడం తగదు అని పువ్వాడ అజయ్ పేర్కొన్నారు. అన్ని వర్గాలకు గుర్తింపు ఇచ్చినట్లే కమ్మ సామాజికవర్గానికి కూడా కేసీఆర్ మంచి గుర్తింపు ఇచ్చారు. రాజకీయంగా, అన్ని రంగాల్లోనూ అవకాశాలు చాలా ఇచ్చి ప్రోత్సహించారు. సినీ నటుడు కృష్ణ చనిపోతే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేయాలని చెప్పిన మహనీయుడు కేసీఆర్. ఇవాళ ఎన్నిక వచ్చిందని ఎన్టీఆర్ విగ్రహం పేరిట సీఎం రేవంత్ హడావుడి చేస్తున్నారు అని మాజీ మంత్రి పువ్వాడ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ విగ్రహం పెడతామని ఎన్టీఆర్ పేరు రేవంత్ రెడ్డి వాడుకుంటున్నాడు. తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు, ఎందుకు ఎన్టీఆర్ విగ్రహం గుర్తుకురాలేదని నిలదీశారు. ఎన్టీఆర్ అభిమాని మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో వచ్చిన ఎన్నికలో సునీతకు కేసీఆర్ అవకాశం ఇచ్చారు. మూడుసార్లు గోపీని ఆదరించినట్లే సునీతను ఆదరించాలి. 1983 నుంచి చివరి వరకు ఎన్టీఆర్ వెంట ఉన్న నేత మాగంటి గోపీనాథ్. పదేళ్లలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో, హైదరాబాద్‌లో కనీవిని ఎరగని అభివృద్ధి జరిగింది. హైదరాబాద్ అభివృద్ధి చూసే మొన్నటి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించారు అని నామా నాగేశ్వర్ రావు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి ఎన్టీఆర్ ఇవాళ గుర్తుకు వచ్చారా? ఖమ్మంలో 60 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని మేము పెట్టాం, ఎన్టీఆర్ చరిత్రను గ్రానైట్‌పై రాశాం. ఎన్టీఆర్ చరిత్ర ఉన్న గ్రానైట్ రాళ్లను తొలగించారు. ఇవాళ ఉప ఎన్నిక కోసం ఎన్టీఆర్ విగ్రహం అని మాట్లాడుతున్నారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశాం. రాజకీయ అవకాశాల కోసం అన్ని పార్టీలు తిరిగిన వారు రేపు ఏ పార్టీలో ఉంటారో తెలియదు. సామాజిక వర్గం మొత్తం తనవైపే ఉందని చెప్పడం సరికాదు అని మాజీ ఎంపీ నామా పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని చూసి ప్రజలు తీర్పు ఇవ్వాలి. రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఎలా సాగుతుందో అందరమూ చూస్తున్నాం. మాగంటి సునీతను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని నామా నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ ఇక్కడ స్థిరపడ్డ పక్క రాష్ట్రాల వారిని అక్కున చేర్చుకున్నాడు. రామోజీ రావును పక్కా రాష్ట్రం పోలీసులు అరెస్టు చేసేందుకు వస్తే, నా రాష్ట్రం నుండి ఎవరిని అరెస్టు చేయడానికి వీలు లేదని, రామోజీ రావు మీద చెయ్యి కూడా పడకుండా కేసీఆర్ అడ్డుకున్నాడు అని నామా నాగేశ్వర్ రావు తెలిపారు.



## తెలంగాణలో డ్రగ్, గన్ కల్చర్ తెచ్చిందే కేటీఆర్

### మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్, నవంబర్ 6 :** సీఎం రేవంత్ రెడ్డి పెట్టే ఇబ్బందుల కారణంగానే పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తెలంగాణలో డ్రగ్, గన్ కల్చర్ తెచ్చిందే కేటీఆర్ అని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు తెలంగాణ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం (నవంబర్ 6) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఓట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలు, లక్షలాది కోట్ల బాకీల సంగతి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ గడిచిన 20 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదన్న తుమ్మల.. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు రోజుకొకరు తెలంగాణకు వస్తున్నట్లు చెప్పారు.

## డిఎస్పీలకు శిక్షణ కార్యక్రమం

### ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 6 :** గ్రూప్ 1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీపీఏకు చేరుకున్న డీజీపీకి టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్త్ గౌరవ వందనంతో స్వాగతం పలికారు. రాజేంద్రనగర్‌లోని టీజీపీఏలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు. ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్థవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రూట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకం గా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. ఇంటెగ్రిటీ, ఎంపథీ, ప్రొఫెషనల్ ఎక్సలెన్స్.. ఈ మూడు ముఖ్యంగా గుర్తించుకోవాలని అన్నారు. ఈ వంద మంది ట్రైనింగ్‌లోనే కాదు.. బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కాంటాక్ట్‌లో ఉండాలని తెలిపారు. పోలీసింగ్‌కు నెట్వర్క్ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## డ్రగ్స్ ఓవర్ డోస్‌తో వ్యక్తి మృతి

**హైదరాబాద్, నవంబర్ 6 :** డ్రగ్స్ భూతం యువతను పట్టిపీడిస్తోంది. ఎంతో భవిష్యత్తు ఉన్న అనేక మంది డ్రగ్స్ భూతానికి బలైపోతున్నారు. తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు శోకాన్ని మిగులుస్తున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో తరచుగా డ్రగ్స్ పట్టుబడటం కూడా తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసులు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏదో ఒక విధంగా సిటీలోకి డ్రగ్స్ ఎంటరవుతూనే ఉంది. తాజాగా డ్రగ్స్ తీసుకుని ఓ వ్యక్తి మరణించడం సంచలనంగా మారింది. డ్రగ్స్ ఓవర్ డోస్‌తో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. రాజేంద్రనగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మొబైల్ రిపేర్ బిజినెస్ చేస్తున్న అలీ డ్రగ్స్‌కు బానిసగా మారాడు. డ్రగ్స్ తీసుకోకుండా ఉండలేని పరిస్థితికి వచ్చాడు. ఈ క్రమంలో నిన్న ఒక అపార్ట్‌మెంట్‌లో అలీ డ్రగ్స్ సేవించాడు. అయితే డ్రగ్స్ ఓవర్ డోస్‌గా తీసుకోవడంతో అలీ ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలిసిన వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు అలీకి డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరి దగ్గర తీసుకున్నాడు? అలీకి డ్రగ్స్‌ను ఎవరు విక్రయించారు? అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## బోరబండ ప్రచారానికి అనుమతి నిరాకరణ

### పోలీసుల తీరుపై మండిపడ్డ బిజెపి శ్రేణులు

**హైదరాబాద్, నవంబర్ 6 :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా చేయనున్న ప్రచారంలో భాగంగా బోరబండలో బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ మీటింగ్‌కు పోలీసులు అనుమతి రద్దు చేశారు. షెడ్యూల్ ప్రకారం బండి సంజయ్ మీటింగ్ గురువారం సాయంత్రం కొనసాగాల్సి ఉంది. తాజాగా ఆయన మీటింగ్ కు పర్మిషన్ ఇవ్వకపోవంతో పోలీసుల తీరుపై బీజేపీ శ్రేణుల మండిపడుతున్నాయి. కాంగ్రెస్ తమపై కుట్రలు చేస్తోందని, కనీసం ప్రచారం చేసుకోనివ్వకుండా ఇలా పర్మిషన్ కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అయితే తమ సభకు అనుమతి ఇచ్చి రద్దు చేయడమేంటని బీజేపీ ఎన్నికల ఇంఛార్జీ ధర్మారావు ప్రశ్నించారు. కచ్చితంగా సాయంత్రం బోరబండలోనే మీటింగ్ జరిపి తీరుతామని స్పష్టం చేశారు. బీజేపీ శ్రేణులంతా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వెల్లడించారు.



## చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య

**సంగారెడ్డి, నవంబర్ 6 :** అనేక మంది అనేక రకాల వ్యాధులతో, మానసిక ఇబ్బందులతో చనిపోతుంటారు. ఆరోగ్యం బాగాలేక, లైఫ్ ఫెయిల్యూర్ కావడం, డిప్రెషన్, లోన్ల ఒత్తిడి వంటి కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కానీ ఇందుకు భిన్నంగా తాజాగా జరిగిన ఓ ఘటన తీవ్రంగా కలిచివేస్తోంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు, ఫైనాన్సియల్ సమస్యలు, లైఫ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు లేకపోయినా ఆమె చనిపోయింది. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసిన సూసైడ్ నోట్ ఒక్కసారిగా షాక్ కు గురి చేస్తోంది. ఇలా కూడా చనిపోతారా? వామ్మో అంటూ ఈ విషయం తెలుసుకున్నవారు ఆశ్చర్యానికి గురవుతున్నారు. సంగారెడ్డి లో జరిగిన ఈ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది. ఓ మహిళ అనూహ్యంగా మరణించిన ఘటన సంగారెడ్డి జిల్లాలో జరిగింది. చీమల ఫోబియాతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని శర్వా హోమ్స్ లో మనీషా ఉరి వేసుకొని సూసైడ్ చేసుకుంది. చీమల ఫోబియాతో తాను చనిపోతున్నానని, తన కూతురు జాగ్రత్త అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చీమల ఫోబియాతో మహిళా చనిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహిణి మరణించడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

## థాయ్‌లాండ్ నుంచి స్వదేశానికి 270 మంది భారతీయులు

**దిల్లీ:** మయన్మార్‌లోని సైబర్ నేర కేంద్రాల్లో పనిచేస్తూ థాయ్‌లాండ్‌కు పారిపోయిన 270 మంది భారతీయ పౌరులను గురువారం భారత్ రెండు సైనిక విమానాల్లో స్వదేశానికి తరలించింది. సైబర్ నేరకేంద్రాలపై అక్కడి ప్రభుత్వం దాడులు చేయడంతో దాదాపు 500 మంది వరకు భారతీయులు థాయ్‌లాండ్‌కు పారిపోయారు. భారత విదేశాంగశాఖ 270 మంది భారతీయులను భారత్‌కు రప్పించింది. అందులో తెలంగాణవారు 12 మంది ఉన్నట్లు తెలంగాణభవన్ అధికారులు తెలిపారు. శుక్రవారం వారిని హైదరాబాద్‌కు పంపడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## ఎమ్మెల్యేల అనర్హతపై మలివిడత విచారణ

### నేడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్

**హైదరాబాద్:** బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలలో మరో నలుగురు ఎమ్మెల్యేల విచారణను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం తన చాంబర్‌లో ప్రారంభించారు. ఈ విచారణకు ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్‌తోపాటు పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, జి. జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్ తరఫు న్యాయవాదులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. ఉదయం 11 గంటలకు తొలుత ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుపై దాఖలు చేసిన పిటిషన్‌పై కేపీ వివేకానంద్‌కు న్యాయవాదులు పలు ప్రశ్నలు సంధించారు. వివేకానంద్ రాజకీయ ప్రస్థానం, ఆయన కుటుంబ రాజకీయ నేపథ్యంపై ప్రశ్నించినట్లు తెలిసింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పిటిషన్ దాఖలు చేసేందుకు బీఆర్ఎస్ అనుమతి తీసుకున్నారా అని అడిగినట్లు సమాచారం. తాము పార్టీలో మౌఖికంగా చర్చించుకున్నాకే ఫిర్యాదు చేశామని వివేకానంద్ సమాధానం ఇచ్చినట్లు తెలియవచ్చింది. పార్టీ మారినట్లు భావిస్తే ఎందుకు షోకాజ్ నోటీసు ఇవ్వలేదనే ప్రశ్నకు బదులుగా ఫిరాయింపు ఎమ్మెల్యేలు అప్పటికే కాంగ్రెస్‌లో చేరిన విషయాన్ని ఆయన గుర్తుచేసినట్లు సమాచారం. తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్ పార్టీ మారినట్లుగా వివేకానంద్, జగదీశ్‌రెడ్డి ఇచ్చిన ఆధారాలపై న్యాయవాదులు పలు కోణాల్లో ప్రశ్నలు వేసినట్లు సమాచారం. తెల్లం వెంకటరావు శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలో కాంగ్రెస్ సమన్వయకర్తగా వ్యవహరించారని పీసీసీ చీఫ్ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని వివేక్ అందజేయగా సర్టిఫైడ్ కాపీ ఉందా అని న్యాయవాదులు ప్రశ్నించినట్లు తెలిసింది. డాక్టర్ సంజయ్ విషయంలోనూ జగదీశ్‌రెడ్డి సమర్పించిన ఆధారాలపైనా ప్రతివాదుల న్యాయవాదులు పలు ప్రశ్నలు వేసినట్లు తెలియవచ్చింది.



### నేడు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు హాజరు

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిపై జగదీశ్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కల్వకుంట్ల సంజయ్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై శుక్రవారం విచారణ జరగనుంది. పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్ అనంతరం విచారణ వాయిదా పడనుంది. తిరిగి ఈ నెల 12, 13 తేదీల్లో ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యేలను పిటిషనర్ల తరఫు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ గత నెలలో విచారణ జరపగా మరో ఇద్దరు ఎమ్మెల్యేలైన కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్లకు సంబంధించి ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

## బీఆర్ఎస్ అవినీతిపై ఎందుకు విచారణ అడగడం లేదు?

- బోరబండ రోడ్ షోలో కేంద్ర మంత్రి బండి సంజయ్
- గోపీనాథ్ మృతిపై విచారణ జరిపించాలని డిమాండ్

**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి రూ.లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ జరిపిస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి.. కేవలం రూ.9 వేల కోట్ల పైనే విచారణ కోరుతూ కేంద్రానికి ఎందుకు లేఖ రాశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ నిలదీశారు. ఎవరిని కాపాడేందుకు రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ అడగడం లేదని ప్రశ్నించారు. గురువారం ఆయన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీ డీకే అరుణ తదితర నేతలతో కలిసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. బోరబండలో రోడ్ షో నిర్వహించి ప్రసంగించారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒక్కటేనని, జూబ్లీహిల్స్ ఎన్నికలో ప్రజలిచ్చే తీర్పు ఆ పార్టీలకు కనువిప్పు కావాలని అన్నారు. “హైదరాబాద్‌లో అంతోఇంతో అభివృద్ధి జరుగుతోందంటే అది కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇస్తున్న నిధుల వల్లే. ఈ అంశాన్ని నిరూపించడానికి.. లెక్కాపత్రంతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి రేవంత్‌రెడ్డి మాట తప్పారు. అనేక సమస్యలతో రైతులు అల్లాడుతున్నా, ప్రమాదం జరిగి ఎన్నో ప్రాణాలు పోయినా మాజీ సీఎం కేసీఆర్ బయటకు రావడం లేదు. కేటీఆర్.. ఎప్పుడెప్పుడు సీఎం అవుదామా అని ఎదురు చూస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఓదార్చింది, రైతుల బాధను పంచుకున్నది భాజపా మాత్రమే. ప్రజలంతా సమస్యలపై మాట్లాడాలని కోరితే భారత రాష్ట్ర సమితి నేతలు మాత్రం ఖబ్రస్తాన్‌లు కడతామని



అంటున్నారు. భారత రాష్ట్ర సమితిని ఓడించి కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్రంలో పరిస్థితి మారిందా? కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో బోరబండలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారా? రోడ్డు విస్తరణ చేయాలని ఇళ్లు కూల్చిన కాంగ్రెస్.. ఎంఐఎం నేతల దుకాణాలు మాత్రం కూల్చడం లేదు. దొంగ ఓట్లు వేయించుకుని విజయం సాధించాలని చూస్తున్నారు. సర్వేల పేరుతో జరిగే తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు. భాజపాను గెలిపించండి. దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి. నా సభకు అనుమతి ఇచ్చి రద్దు చేస్తారా? నియోజకవర్గంలోని రహ్మత్‌నగర్ అసలు పేరు మీనాక్షినగర్” అని సంజయ్ అన్నారు.



## అరుంధతి రెడ్డికి ఘన స్వాగతం పలికిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ

**హైదరాబాద్, నవంబర్ 6 :** ప్రపంచ మహిళా వరల్డ్ క్రికెట్ కప్ గెలుపులో తన వంతు కృషిచేసిన తెలంగాణ మహిళా క్రికెట్ క్రీడాకారిణి అరుంధతి రెడ్డికి నేడు శంషాబాద్ ఎయిర్పోర్టులో ఘన స్వాగతం లభించింది. తెలంగాణకు గర్వకారణంగా నిలిచిన అరుంధతి రెడ్డి ఇటీవల జరిగిన 2025 మహిళా వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టుకు విజయాన్ని అందించడంలో కృషి చేసింది. నవంబర్ 2న తొలిసారిగా ప్రపంచ కప్‌ను భారత మహిళల జట్టు గెలుచుకుంది. ఈ విజయానంతరం నేడు (నవంబర్ 6న) అరుంధతి హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోగా, కుటుంబ సభ్యులు, అభిమానులు, సన్నిహితులు పెద్ద ఎత్తున ఎయిర్‌పోర్టుకు వచ్చి ఆమెను అభినందించారు. ఇక తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి సైతం అరుంధతికి ఘన స్వాగతం పలికారు.

## ఎరువుల కొరతను నివారించాలి : మంత్రి తుమ్మల

**హైదరాబాద్:** యాసంగి సీజన్‌లో ఎరువుల కొరతను నివారించేందుకు కేటాయింపుల మేరకు కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సీజన్ మొత్తానికి 10.40 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించిందని.. అందులో మొదటి మూడు నెలలకు ఆరు లక్షల టన్నులు సరఫరా చేయాలని కోరారు. యాసంగి సీజన్‌లో ఎరువుల సరఫరాపై గురువారం ఆయన సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. “గత సీజన్ ప్రారంభం కాకముందే కేంద్ర ప్రభుత్వాన్ని అడిగినా.. కేటాయింపుల మేరకు సరఫరా చేయలేదు. యాసంగి సీజన్‌లోనైనా కేటాయించిన ఎరువుల్లో 60 నుంచి 70 శాతం మేర అక్టోబరు, నవంబరు, డిసెంబరులలో సరఫరా చేస్తే రైతులకు ఇబ్బందులుండవు. కేంద్రం అక్టోబరు కేటాయింపుల్లో 37 వేల టన్నులు పంపించలేదు. డిసెంబరు మూడో వారం నుంచి యూరియా వాడకం అధికంగా ఉంటుంది. ఆ సమయానికి ముందే నిల్వలు రాష్ట్రానికి రావాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 1.43 లక్షల టన్నుల యూరియా, 58 వేల టన్నుల డీఏపీ, 2.09 లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయి. కేంద్రం నుంచి ఎరువులు సక్రమంగా వస్తే ఈ నిల్వలు రానున్న రోజుల్లో మరింతగా పెరుగుతాయి.

# అమెరికాలో ట్రంప్ వ్యతిరేక పవనాలు!



**ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఏడాదిలోనే వపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. తమ దేశంలోనే గాకుండా ప్రపంచం యావత్తు ఇప్పుడు ట్రంప్ తీరుపై మండిపడుతోంది. పెద్దన్న పాత్రలో ప్రపంచానికి మేలు చేయడం, దేశీయంగా ఆదరణ పొందడంలో ట్రంప్ విఫలమ్యారు. అంతేకాదు ప్రతి ఒక్కరూ ట్రంప్ దిగిపోవాలనే కోరుకుంటున్నారు. ముఖ్యంగా స్థానికంగా అమెరికా ప్రజలు కూడా ట్రంప్ తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అందుకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ప్రపంచాన్ని పలు రకాలుగా బెదిరిస్తూ, వీరంగాలు వేస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు జోహ్రాన్ మమ్దానీ విజయం నైతికంగా పెద్ద ఎదురుదెబ్బ. అంతేగాకుండా రాజకీయంగా ఘాటైన హెచ్చరికగా కూడా చూడాలి. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగమించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్ఠాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొనడం అపూర్వమే గాకుండా, అద్వితీయంగానూ గుర్తించాలి.**


న్యూయార్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమాక్రట్లు గెలవడం ట్రంప్ చాపకింద నీరు చేరించదనే చెప్పలి. వివిధ కీలక పదవులను గెలుచుకొని వీరుచరిత్రను సృష్టించడం కన్నా ట్రంప్‌కు సవాల్ విసిరారని చెప్పాలి. న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో జోహ్రాన్ మమ్దానీ అద్వితీయ విజయం సాధించారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి గజాలా హష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి ఆఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు. అందులోనూ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమాన్‌ను ఆయన చిత్తుగా ఓడించడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో డెమాక్రట్ల విజయం ట్రంప్ పాలనాతీరుపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి నిదర్శనగంఅ చూడాలి. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానంలో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని పిన్నవయస్కుడైన ముమ్దానీ చేజిక్కించుకోవడం ఓ చరిత్ర అయితే..అతను ట్రంప్‌కు సవాల్ విసరడం మరో చరిత్రగా గుర్తించాలి. దేశాధ్యక్షుడయిన ట్రంప్ వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచాడు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది. ఆ నగర మేయర్లు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంటారు. అలాంటి కీలక పదవిని దక్కించుకునేందుకు మమ్దానీ విలక్షణ పోరాటాన్ని వీరోచితంగా నడిపారు. డెమొక్రాటిక్ సోషలిజం తన సిద్దాతం అని బాహాటంగా చాటుకున్న మమ్దానీ ఖదేశానికి కుబేరులు అవసరం లేదని ధంకా బజాయించి మరీ చెప్పడం విశేషం. దాంతో సంపన్నులు వందల వేల కోట్ల డబ్బు గుమ్మరించి అతడిని ఓడించాలని చూశారు. కొందరు కార్పొరేట్లు నామమాత్రంగా మద్దతు తెలిపినా ఎన్నికల నిధులు మాత్రం విదల్చకపోవడం గమనార్హం. పేదల కొద్దిపాటి చందాలతో పోటీచేసి పెద్దలకు చుక్కలు చూపించారు మమ్దానీ. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ వంటి జాతీయవాద నినాదాలతో రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లో మమ్దానీని ఓడించేందుకు గట్టిగా కృషిచేశారు.

విద్వేషపూరిత ప్రచారాన్ని మమ్దానీ ప్రజా సంక్షేమ నినాదాలతో ఢీకొట్టారు. అమెరికా గొప్పదేశం కావాలంటే సామాన్యుల సమస్యలు నెరవేరడం తక్షణ అవసరమని సంక్షేమ హామీలతో సవాల్ విసిరారు. అణ్వస్త్రాల కన్నా ప్రజలకు అన్నవస్త్రాలు ముఖ్యమని చాటిచెప్పారు. కూడూ, గూడూ, గుడ్డా కావాలని దేశ నాయకత్వానికి గడ్డిపెట్టారు. శుష్క జాతీయవాద నినాదాలను ప్రజావాణితో ఎదుర్కొన్నారు. సంపన్న అమెరికాకు మరోసారి పేదల బాగోగులను గుర్తుచేసి గుణపాఠం చెప్పారు. ట్రంప్ విధానాలకు ఈ విజయ పరంపర చెంపపెట్టు లాంటిది. రిపబ్లికన్ ఉడుం పట్టులో బిగుసుకుపోయిన అమెరికాలో మారుతున్న ఆలోచనా ధోరణికి ఈ విజయాలు అద్దం పట్టాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాలపై నిరసనగా కూడా ఈ విజయాలను చూడాల్సి ఉంటుంది. ట్రంప్ రెండోసారి అధజకారం చేపట్టాక జరిగిన ఈ అతిపెద్ద ఎన్నికల ఫలితాలు డెమొక్రాట్లకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి. న్యూయార్క్‌ను మమ్దానీ గెలుచుకోవడంతో పాటు, న్యూజెర్సీ, వర్జీనియా గవర్నర్లుగా డెమొక్రటిక్ పార్టీకి చెందినవారే గెలవడం విశేషం. ట్రంప్ పార్టీ, ఆయన బృందం, మతవాదులూ మితవాదులు కలసికట్టుగా ముస్లిం వ్యతిరేకతను ఎంతగా రేపినప్పటికీ మమ్దానీ, హష్మీల విజయం ఆపలేకపోయారు. డెమొక్రాటిక్ పార్టీ తరఫున నగర మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండుమందిని వెనక్కునెట్టి మమ్దానీ ఎన్నికకావడం మిగతా ప్రపంచాన్ని ఆకర్షించింది, ట్రంప్‌ను భయపెట్టింది. అతని విజయం ఖాయమని అర్థం అవుతున్నకొద్దీ ట్రంప్ దాడిహెచ్చింది, దూకుడు పెరిగింది. ఓటర్లకు మమ్దానీ మత, సైద్ధాంతిక మూలాలను ట్రంప్ పదేపదే గుర్తుచేస్తూ, ఈ కమ్యూనిస్టు ఏలుబడిలో నగరం నాశనమైపోతుందని హెచ్చరించారు.

వెయ్యేళ్ళ విఫలకమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలోకితెచ్చి ఆర్థికంగా, సామాజికంగా నగరాన్ని భ్రష్టు పట్టిస్తాడన్నారు. మమ్దానీని ఎన్నుకుంటే నిధులివ్వకుండా నగరాన్ని నిలువునా మాడ్చేస్తానని కూడా పౌరులను ట్రంప్ బెదిరించారు. మమ్దానీ కనుక గెలిస్తే తమ పెట్టుబడిదారీ సమాజం మీద ఆ ప్రభావం అధికంగా ఉంటుందని ట్రంప్ భయం. పునాదిలోనే దానిని చిదిమేయడానికి తన పార్టీని ఈ ఎన్నికల్లో పోటీచేయనివ్వకుండా, డెమొక్రాటిక్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆండ్రూ కుమోకు మద్దతు ప్రకటించారు. డెమొక్రాటిక్ పార్టీ భవిష్యత్తును నిర్ణయించేది దాని నాయకత్వం కాదు, కార్మికవర్గమేనని బెర్నీశాండర్స్ మరోమారు గుర్తుచేస్తున్నారు. తన విజయాన్ని కారు చీకటిలో కాంతిరేఖగా మమ్దానీ అభివర్ణించడం సముచితం. రెండుపార్టీల మధ్యా పెద్ద తేడాలేకుండా ఘనీభవించిపోయిన అమెరికాలో సామాన్యుల సంక్షేమానికీ, శ్రేయస్సుకూ హామీపడుతున్న ఎజెండాతో కొత్త రాజకీయానికి మమ్దానీ తెరదీశారని చెప్పవచ్చు. వలసదారులను తరిమేస్తున్న రాజ్యంలో ఓ వలసదారుల సంతానం విజయం సాధించి ట్రంప్‌కు సవాల్ విసరడం సామాన్య విషయం కాదు.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

- గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు
- గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం
- ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు




**హైదరాబాద్, నవంబర్ 6 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్లో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకా శాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సంద ర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహి ల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఇది ప్రజలకు కూడా బాగా తెలుసు.

## జూబ్లీహిల్స్‌లో వేడెక్కిన ప్రచారం

### కోడికూరపై పాటపాడి ఆకట్టుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే

**హైదరాబాద్, నవంబర్ 6 :** అన్ని ప్రధాన పార్టీలకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఎన్నిక తేదీ దగ్గరపడుతుండటంతో హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ తరఫున వీ నవీన్ యాదవ్ ఉపఎన్నికలో పోటీ చేస్తున్నారు. జోరుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇక, నవీన్ యాదవ్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం చురుగ్గా ప్రచారంలో పాల్గొంటున్నారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. అశ్వారావు పేట కాంగ్రెస్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన చాలా వినూత్నంగా ప్రచారం చేశారు. ప్రచారం సందర్భంగా ఓ చికెన్ షాపులో ఆయన సందడి చేశారు. చికెన్ కొట్టడంతో పాటు చికెన్‌పై పాట పాడి అందర్నీ ఆశ్చర్యపరిచారు. 'కొయ్యక కొయ్యక నేను కోడిని కోసి వండుకుంటే..' అని పాట సాగుతుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోపై స్పందిస్తున్న నెటిజన్లు ఎమ్మెల్యే పాటపై ప్రశంసలు కురిపిస్తున్నారు.



## రేవంత్ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ ఆగ్రహం

### ఎన్నికల అధికారికి ఫిర్యాదు

**హైదరాబాద్, నవంబర్ 6 :** ముస్లింల పట్ల బెదిరింపు ధోరణితో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని, అతనిపై చర్య తీసుకోవాలని బీఆర్కే భవన్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసిన శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, మహ్మద్ షకీల్, బీఆర్ఎస్ నేతలు ప్లలె రవికుమార్, కిశోర్ గౌడ్, సల్మాన్‌ఖాన్‌తో పాటు ఇతర బీఆర్ఎస్ మైనార్టీ నేతలు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలపై జరుగుతున్న దాడులు, ముస్లింలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డిని కోరారు. ముస్లింలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డికి వేర్వేరుగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మైనార్టీ నేతలు ఫిర్యాదు చేశారు.

## ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేయాలి

### రోడ్డు భద్రతా కమిటీ ఛైర్మన్ జస్టిస్ సప్రే



**హైదరాబాద్:** చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై సుప్రీంకోర్టు రోడ్డు భద్రత కమిటీ సమీక్ష నిర్వహించింది. సుప్రీంకోర్టు నియమించిన రోడ్డు భద్రతా కమిటీ ఛైర్మన్, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే, సభ్యులు సంజయ్ బందోపా ధ్యాయ ఇవాళ హైదరాబాద్‌కు విచ్చేసి.. చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. చేవెళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి గల కారణాలను కమిటీ అడిగి తెలుసుకుంది. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి.. ప్రమాదం జరగడానికి గల కారణాలను కమిటీకి తెలియజేశారు. ఆర్టీసీ బస్సుల ఫిట్‌నెస్ మరోసారి తనిఖీ చేయాలని, వాటితో పాటు ఇతర బస్సులు, కమర్షియల్ వాహనాలను తనిఖీ చేసి ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేయాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ప్రతి వాహనం ఇన్సూరెన్స్, పర్మిట్, ఫిట్‌నెస్ కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి విస్తరణ పనులను తొందరగా చేపట్టి పూర్తి చేయాలని ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులకు సూచించారు. మైనింగ్ క్వారీల నుంచి పరిమితికి మించి లోడ్ వెళ్లకుండా చూడాలని మైనింగ్, రవాణా శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రత నిధిని ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతా కమిటీ సమావేశంలో రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి, అడిషనల్ డీజీ మహేష్ భగవత్, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, మైనింగ్ డైరెక్టర్ భవేశ్ మిశ్రా, జేటీసీలు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య, ఆర్టీసీ, ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో డమ్మీ తుపాకితో కాల్పులు

### విచారణ చేపట్టిన పోలీసులు

**మెదక్, నవంబర్ 6 :** ఇద్దరి మధ్య నెలకొన్న భూవివాదం.. ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. పంట కోసేందుకు సిద్ధమైన రైతును అడ్డుకునేందుకు ప్రత్యర్థి డమ్మీ తుపాకీతో బెదిరింపులకు గురి చేశాడు. ఈ ఘటన మెదక్ జిల్లా పరిధిలోని హవేలిఘన్‌పూర్ గ్రామ పరిధిలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. ఎల్లం అనే రైతు తన వరి పంటను కొసేందుకు సిద్ధమయ్యాడు. అయితే హైదరాబాద్‌కు చెందిన హరినాథ్ అనే వ్యక్తి తన అనుచరులతో ఆ పొలం వద్దకు చేరుకున్నాడు. పంట కోసేందుకు వీల్లేదని, ఈ భూమి తనదని డమ్మీ తుపాకీతో ఎల్లంను బెదిరించాడు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన ఎల్లం పోలీసులకు సమాచారం అందించాడు. పొలం వద్దకు చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. హరినాథ్ వద్ద ఉన్న డమ్మీ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ భూవివాదం కోర్టులో ఉందని, వరి పంటను కోసేందుకు ఎల్లం కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ప్రాణం తీసిన బీడీ

### మంటలు అంటుకుని వ్యక్తి దుర్మరణం

**నిర్మల్, నవంబర్ 6 :** ఓ వృద్ధుడి ప్రాణాలను బీడీ బలి తీసుకుంది. మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. ఈ దారుణ ఘటన నిర్మల్ జిల్లాలోని దండేపల్లి మండ పరిధిలోని తళ్లపేట గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తళ్లపేట గ్రామానికి చెందిన నాగయ్య(55) తన భార్య, కుమారుడు, కోడలితో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే బుధవారం రాత్రి తన గదిలో నాగయ్య ఒంటరిగా నిద్రించాడు. బీడీ తాగే అలవాటు ఉండడంతో.. అర్ధరాత్రి వేళ వెలిగించాడు. దాన్ని ఆర్పేయకుండానే నిద్రలోకి జారుకున్నాడు. మంటలు మంచానికి అంటుకున్నాయి. దీంతో క్షణాల్లోనే బెడ్‌షీట్లకు మంటలు వ్యాపించి, నాగయ్య సజీవ దహనమయ్యాడు. కాలిన వాసన రావడంతో కుమారుడు, కోడలికి మెలకువ వచ్చింది. అప్పటికే మంటల్లో కాలిపోయిన నాగయ్యను బయటకు లాగారు. కానీ అప్పటికే ప్రాణాలొదిలాడు. మృతుడి భార్య రాణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## విషాహారం తిని 140 గొర్రెలు మృత్యువాత

**నల్లగొండ, నవంబర్ 6 :** నల్లగొండ జిల్లా వేములపల్లిలో దారుణం జరిగింది. మేత మేస్తూ అకస్మాత్తుగా సుమారు 140 గొర్రెలు మృతి చెందాయి. పొలంలో గొర్రెలు ఎక్కడిక్కడ ఉన్నచోటనే మృత్యువాత పడ్డాయి. చనిపోయిన గొర్రెలు సూర్యాపేట జిల్లా పెనుపాడు మండలం అనంతారం, అన్నారం, దోసపాడు గొర్రెల కాపరులకు చెందినవి. గురువారం ఉదయం పొలంలో మేత మేస్తుండగా.. గొర్రెలన్నీ ఒక్కసారిగా ఉన్నచోటనే చనిపోయాయి. ఈ ఘటనలో గొర్రెల కాపరులు ఆందోళన చెందారు..ఒక్కొక్కటిగా చూస్తుండగానే 140 గొర్రెలు చనిపోవడంతో లబోదిబోమంటున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పశుసంవర్ధక శాఖ అధికారులు మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. విష ఆహారం తినడం వల్లనే గొర్రెలు మరణించినట్టు భావిస్తున్నారు అధికారులు. మరణించిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించనున్నారు అధికారులు.

## చెల్లెలి పెళ్లి విషయంలో వివాదం

### ఆవేశంలో తండ్రి గొంతుకోసి హత్య చేసిన కొడుకు

**కాకినాడ, నవంబర్ 6 :** చెల్లెలి పెళ్లి విషయంలో తలెత్తిన వివాదంలో ఓ వ్యక్తి కన్న తండ్రిని గొంతు కోసి హత్య చేసాడు. ఈ దారుణ ఘటన తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తొర్రేడులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఒడిశాల అప్పారావు(49) ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె వివాహం కాగా.. చిన్న కుమార్తెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల పెళ్లి సంబంధం రాగా.. రూ.2 లక్షలు కట్నంగా ఇవ్వాలని కోరారు. అంత మొత్తం ఇచ్చుకోలేనని తండ్రి అప్పారావు వెనుకడుగు వేశాడు. గురువారం ఈ విషయమై తండ్రితో కుమారుడు సాయికుమార్ వాగ్వాదానికి దిగాడు. ఆవేశంతో తండ్రి తలను గోడకేసి కొట్టాడు. అడ్డుకోబోయిన తల్లి, సోదరిని గదిలోకి నెట్టి తలుపు గడియపెట్టాడు. అంతటితో ఆగకుండా.. ఇంట్లో కూరగాయలు కోసే చాకుతో తండ్రి గొంతు కోశాడు. తీవ్రంగా గాయపడిన అప్పారావు అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. సీఐ ప్రసన్న వీరయ్య గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**తిరుమల, నవంబర్ 6 :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 21 తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి నవంబరు 20న తిరుచానూరులో పద్మావతి అమ్మవారిని దర్శించుకుని అనంతరం తిరుమలకు చేరుకుంటారు. ఆలయ సంప్రదాయం ప్రకారం నవంబరు 21న రాష్ట్రపతి ముందుగా శ్రీ వరాహస్వామి ఆలయాన్ని, తరువాత శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనం సమావేశ మందిరంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 6 :** హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. పలు ఫిర్యాదులు రావడంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఎపిలో ఇప్పటికే పెద్ద ఎత్తున సోదాలు సాగాయి. ఈ క్రమంలో నగరంలోని మూసాపేట్, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో డాక్యుమెంట్స్ రైటర్స్ లేనిదే రిజిస్ట్రేషన్ పక్రియ జరగట్లదవే వరుస ఫిర్యాదుల నేపథ్యంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించినట్టు తెలిపారు హైదరాబాద్ ఏసిబి డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.. ప్రజల నుంచి వచ్చిన కంప్లైంట్ లకు బలం చేకూరే విధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేసే సమయంలో 15మందికి పైగా డాక్యుమెంట్ రైటర్స్ ఆఫీస్ లోనే స్లాట్ బుకింగ్ కన్నా పదుల లంఖ్యలో ఎక్కువ డాక్యుమెంట్స్ తో ఉండడంపై అధికారులు దృష్టి పెట్టారు. ఒక డాక్యుమెంట్ రైటర్ వద్ద దొరికిన 10వేల రుపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో అన్నకోణంలో దర్యాప్తు చేస్తున్నామని,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్స్ ఉండడంపై జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామన్నారు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్**

**వాజేడు, రాజముద్ర న్యూస్:** యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సమాజంలో ఆదర్శవంతమైన జీవితాన్ని కొనసాగిస్తూ ఉన్నతంగా జీవించాలని ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. ధర్మారం గ్రామంలో అభయ కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో మాట్లాడుతూ..యువకులు గంజాయి మత్తు పదార్థాలకు, జల్సాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తును నిర్వీర్యం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలు వినియోగించిన రవాణా చేసిన పోలీస్ కేసు నమోదు చేయడంతో పాటుగా చట్టరిత్య చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని,టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు ప్రజలకు తెలియకుండా వారి ఖాతాలోకి డబ్బు జమ చేసుకోవడం జరుగుతుందని,వాట్సాప్ లో ఏవైనా లింకులు పంపిస్తే వాటిని క్లిక్ చేయకూడదని, ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్,సిఆర్పిఎఫ్ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మకు అక్షరమాల

- **మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు**

**వాజేడు, రాజముద్ర న్యూస్ :** మండల సమైక్య ఆఫీస్ విద్యాశాఖ,డిఆర్డిఏ సమన్వయంతో సంపూర్ణ అక్షరాస్యత సాధించే లక్ష్యంతో ఎంఈఓ తేజవత్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన మహిళా సంఘాలకు రిసోర్స్ పర్సన్స్ లతో గురువారం శిక్షణ ఇచ్చారు. ఉల్లాస్ టాస్ జిల్లా సమన్వయకర్త పీర్ల కృష్ణ బాబు పాల్గొని,మాట్లాడుతూ.. "అమ్మకు అక్షరమాల "అనివార్య కారణాల వల్ల చదువుకు దూరమైనటువంటి పెద్దవారిని, మహిళలను మరలా చదువు వైపు ప్రోత్సహించి వయోజనులను వృద్ధిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. మహిళలను అక్షర జ్యోతులుగా వెలిగించాలని ప్రభుత్వం సంకల్పించింది. నిరక్షరాస్యత నిర్మూలన, అర్ధంతరంగా చదువు మానేసిన వారికి విద్యను అందించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్యచరణ చేశాయని, వాజేడు మండలంలో లెర్నర్స్1449, వాలంటీర్ 177 మందిని గుర్తించి మ్యాచింగ్ బ్యాచ్ చేసి ఒక వాలంటరీకి 10 పదిమంది లెర్నర్సను విభజన చేసి విద్యను అందించే విధంగా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. మండలంలో సంపూర్ణ అక్షరస్యత ఆశయంగా ప్రత్యేక కార్యచరణతో మండల నిరక్ష రాశులను గుర్తింపునకు ప్రక్రియను మండల విద్యాశాఖతో పాటు గ్రామీణ అభివృద్ధి శాఖల సహకారంతో ముందుకు వెళ్తామని ఎంపీఓ సతీష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు, మండలం విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ఏపిఎం సతీష్, సిఆర్పిఎస్ రాజేశ్వరి,సునీత,సీసీలు మల్లీశ్వరి, వెంకటలక్ష్మి, సత్యనారాయణ, అకౌంటెంట్ భవాని,వివోఏ, వివో పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ సాగుపై అవగాహన

**వాజేడు, రాజముద్ర న్యూస్ :** మండల కేంద్రంలో పేరూరు గ్రామ పరిధిలో గల రైతులకు ఈరోజు ఉదయం 9 గంటలకు రైతు వేదికలో ఉద్యాన శాఖ, కేఎన్ బయోసైన్స్ ఆయిల్ పామ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఏఈఓ హరీష్ తెలిపారు. సబ్సిడీలు, సాగుపై దిగుబడి ఆదాయాల గురించి తెలియపరచడం జరుగుతుందని, రైతులు ఈ యొక్క కార్యక్రమానికి హాజరుకావాలని తెలిపారు.

# నేడు వందేమాతరం సామూహిక గీతాలాపన

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ వందే మాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు (శుక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఇందులో భాగంగానే వికారాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉదయం 10.00 గంటలకు వందేమాతరం సామూహిక గీతాలాపన ఉంటుందని అన్నారు. కలెక్టరేట్ సహా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వందే మాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని విధిగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో కూడా ఆలపించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**డాక్టర్ గోపగాని సురేందర్**

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బ్రీత్ ఆసుపత్రు వైద్యుడు డాక్టర్ గోపగాని సురేందర్ అన్నారు. కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఆయన పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని తను డాక్టర్ అయ్యానని,పాఠశాల విద్యార్థికి తల్లి లాంటిదని,బంగారు భవిష్యత్ కి పునాది ఇక్కడి నుంచే ప్రారంభం అవుతుందని తెలిపారు. తన జన్మదినం సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థిగా పరీక్ష ప్యాడ్ లను అందించానని, భవిష్యత్ లోనూ విద్యార్థులకి,పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయసాకారాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపగాని కమలమ్మ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్,ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మల్లయ్య, అరుణ,తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే ఆందోళన బాట తప్పదు

## టీయూడబ్ల్యూజే రాష్ట్రకార్యవర్గ సమావేశం స్పష్టం

**హైదరాబాద్, రాజముద్ర న్యూస్:** గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. గురువారం నాడు శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళులు అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆథిత్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో రోడ్లను వెంటనే బాగు చేయాలి

**ఎల్ఐసి ఆఫీసు సమీపంలో ఉన్న గుంతల రోడ్ పై సిపిఎం నాయకులు నిరసన**



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి ఆఫీసు సమీపంలో గుంతల మయమైన రోడ్డుపై సిపిఎం పార్టీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ మహిపాల్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్లు బాగుచేయాలని జిల్లాలో రోజు రోజుకు యాక్సిడెంట్లు పెరుగుతున్నాయన్నారు. అనేక మంది పేదలు, కూలీలు, రైతులు చనిపోతున్న పరిస్థితి జిల్లాలో నెలకొందన్నారు. ఈ రోడ్ ప్రమాదలలో చనిపోయినది పేదలు మాత్రమే, ఎంపీ ఎమ్మెల్యే లు కాదని పేర్కొన్నారు. రోడ్ యాక్సిడెంట్లు అరికట్టాలంటే తక్షణమే రోడ్లు బాగు చేయాలని చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని, జిల్లా ఆర్ అండ్ బి, జెడ్పి, పంచాయతీ రోడ్లను బాగు చేయాలని ప్రభుత్వనికి డిమాండ్ చేశారు. రోడ్ల విషయంలో అభివృద్ధి జరిగినచో ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయాలు ముట్టడిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నరు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్, సత్యనారాయణ, నవీన్, నాయకులు అక్బర్, శ్రీనివాస్, లక్ష్మయ్య, కృష్ణ, రాజేందర్, నర్సింలు, అనంతయ్య, రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంతవరకు పోరాటం ఆగదు

**బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్**



**ములుగు, రాజముద్ర న్యూస్ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ములుగు జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో బ్లాక్ బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ సభా అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ.. వచ్చే స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి, 9వ షెడ్యూల్లో రాజ్యాంగ సవరణ చేయాలని,వచ్చే పార్లమెంటు సమావేశంలో బిసి బిల్లు ప్రవేశపెట్టాలని,బీసీల 42శాతం రిజర్వేషన్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, తెలంగాణలోని బిజెపి, కాంగ్రెస్, ఎంపీలు, బీసీమంత్రులు రాజీనామాలు చేయాలని, రాజ్యాంగ సంక్షోభం ఏర్పడితేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని, బీసీల సాధన కోసం మరో తెలంగాణ, జిల్లా ఉద్యమాన్ని నిర్మిస్తామని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. బీసీ ఉద్యమంలో మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీలు, కుల సంఘాలు ఉద్యోగ సంఘాలు మేధావులు విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి గౌడ్, బీసీ జెఎసి ములుగు మండల అధ్యక్షులు రామంచి రామ ప్రతాప్,బిసి జేఏసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కందకట్ల సారయ్య, సామాజిక న్యాయవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు యాసబోయిన సాంబయ్య యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బీసీ జేఏసీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు వీరబాబు, బీసీ జేఏసీ ములుగు జిల్లా నాయకులు గంద్రకోట జంపన్న,మల్లంపల్లి మండల సాధన సమితి వ్యవస్థకు అధ్యక్షులు గోల్కొండ రాజు,సిపిఐ పార్టీ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్, వర్మ బీసీ జేఏసీ ములుగు జిల్లా నాయకులు కారు పోతుల యాదగిరి గౌడ్, కాకి రవిపాల్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాకి అశోక్ బాబు,మాదిగ సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు భూక్య దేవా నాయక్, సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు పి శ్యామల నాయక్,గౌడ జేఏసీ బీసీ నాయకులు చంద్రగిరి కుమార్,యాదవ సంఘం రాష్ట్ర నాయకులు మెరుగు రాజు యాదవ్,టిఆర్ఎస్ నాయకులు కుక్కల సంపత్ గౌడ, జేఏసీ నాయకులు గుండు రజినీకాంత్ గౌడ్, తదితర ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర 2389 రూపాయలు,కామన్ గ్రేడ్ కి 2369 రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించి కొనుగోళ్లు చేపడుతున్నట్లు వెల్లడించారు. కావున రైతులు ఆరుగాలం కష్టపడి పని చేసి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని కోరారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడంతో పాటుగా ఉచిత విద్యుత్,పంటకి గిట్టుబాటు ధర కల్పించడంతో రాష్ట్రంలో వరి పంట దిగుబడి పెరిగిందని చెప్పారు. కార్యక్రమంలో తహసిల్దార్ లూథర్ విల్సన్, వ్యవసాయాధికారి నారెడ్డి సీతారాం రెడ్డి,సీఈఓ పావురాల వెంకటేశ్వర్లు,ఆర్ఐ లక్ష్మణ్, ఏఈఓ బాలకృష్ణ,కాంగ్రెస్ నాయకులు సుమన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటనారాయణ, మెట్టు అనిల్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

- **అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి.**
- **బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** గురువారం కొండాపూర్ డివిజన్, శ్రీరామ్ నగర్ కాలనీలోని రామాలయం ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బిక్ష ఏర్పాటు చేసిన శ్రీకాంత్ యాదవ్ గారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయన్నారు, శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 41 రోజులు మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చెప్పట్టి నిత్య పూజలు, ధ్యానాలతో ఆ స్వామి వారి కృప కటాక్షాలు అందరిపై ఉంటాయన్నారు.

# భూ యాజమానికి తెలియకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు

- **భూసారం కోల్పోయి, బావి వలే మారిన వ్యవసాయ భూమి చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కి ఫిర్యాదు**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** వారసత్వంగా వచ్చిన పట్టా భూమిలో తమకు తెలియకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన రామసాని ఎల్లయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత భూ యాజమాని మిట్టకోలు శ్రీను గురువారం డిప్యూటీ తహశీల్దార్ సుధీర్ కి ఫిర్యాదు చేశారు. బాధితుని కథనం ప్రకారం తిరుమలాయపాలెం మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన మిట్టకోలు శ్రీను పేరున సర్వే నెంబర్ 110/9 లో వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిలో అదే గ్రామానికి చెందిన రామసాని ఎల్లయ్య అనే వ్యక్తి గత అక్టోబర్ నెల 27 న ఎలాంటి అనుమతి లేకుండానే తన సొంత జేసిబితో సాయంతో సుమారుగా వంద ట్రక్కులకు పైగా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపినట్లు తెలిపారు. తవ్వకాలు జరిపిన భూమిలో పెద్ద బావి వలే గుంత ఏర్పడటంతో సాగుకు ఉపయుక్తంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకు తెరువు కోసం పట్టణానికి వెళ్తే,తమకి తెలియకుండా అక్రమంగా మట్టిని తవ్వి బచ్చోడు,బచ్చోడు తండా,హస్నాబాద్ గ్రామాలకి రవాణా చేసి ఒక్కో ట్రక్కుకి 700 రూపాయలకి పైగా విక్రయించినట్లుగా ఆరోపించారు. అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం తెలుసుకున్న తమ తల్లి ఇదేంటని ఎల్లయ్యని ప్రశ్నిస్తే బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పూర్తి వివరాలు పరిశీలించి,విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహశీల్దార్ తెలిపారు.

**అక్రమంగా చెరువు మట్టి తవ్వకాల్లో ఆయనే టాప్**

పట్టా భూమి,ప్రభుత్వ భూమి,చెరువు,శిఖం అనే తేడా లేకుండా సదరు వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా మట్టి మాఫియాగా ఏర్పడి అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి లక్షల రూపాయలు సొమ్మచేసుకున్నాడనే ఆరోపణలు గ్రామంలో వినవస్తున్నాయి. పలుమార్లు సమాచారం తెలుసుకుని సంబంధిత అధికారులు వెళ్లే లోపు మట్టి తవ్వకాలు నిలిపివేసి అక్కడి నుంచి పరారయ్యేవాడిని స్థానికులు చెబుతున్నారు.



## బచ్చోడు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఆధార్ శిబిరం

### హర్షం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లితండ్రులు

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** విద్యార్థులు ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి.కృష్ణ మోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఇంచార్జి డీఈఓ డాక్టర్ పి.శ్రీజ విద్యార్థులకు సాధ్యమైనంత త్వరగా అపార్ ఐడీలు జెనరేట్ చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ప్రత్యేకంగా చొరవ తీసుకుని గురువారం ఈ ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. అపార్ ఐడీలు పూర్తి చేసేందుకు ఆధార్ సమాచారం తప్పనిసరి కావడంతో,కొందరు విద్యార్థుల ఆధార్ వివరాలు,వేలిముద్రల నవీకరణ,పుట్టిన తేదీల్లో వ్యత్యాసం ఉండటంతో, వాటిని సరి చేస్తూ,మార్పులు చేయాల్సి ఉంది. దీంతో విద్యార్థులు స్వయంగా ఆధార్ కేంద్రాలకు వెళ్ళాల్సిన అవసరం ఏర్పడింది. తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఒక్క ఆధార్ కేంద్రం కూడా అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఖమ్మం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పాఠశాల విద్యార్థులు ఇబ్బంది పడకూడదని ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలోనే ఆధార్ శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. దీంతో సుమారు 50 మంది విద్యార్థులు ఆధార్ శిబిరంలో పాల్గొని తమ ఆధార్ లోని వివరాలను,పుట్టిన తేదీలను సవరణ చేయించుకోగలిగారు. మరి కొందరి వేలిముద్రల నవీకరణ,చిత్రాలు తదితర సమస్యల్ని ఈ శిబిరం ద్వారా అప్డేట్ చేయించారు.




## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై కూచిపూడి జగదీశ్

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే,డయల్-1090 పై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ కూచిపూడి జగదీశ్ అన్నారు. తిరుమలాయపాలెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిపి సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం మాదిరిపురం గిరిజన సంక్షేమ బాలురు వసతి గృహ పాఠశాల,కళాశాల విద్యార్థులకి సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్,ఈ మెయిల్,వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే,మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని, సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1090 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గోడ పుల్లయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## పీఎం శ్రీ నిధులు సమర్థవంతంగా వినియోగించాలి

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** పీఎం శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో పీఎం శ్రీ నిధుల వినియోగంపై సంబంధిత అధికారులతో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎంపికైన 28 పీఎం శ్రీ పాఠశాలలకు నిధులు మంజూరు అయ్యాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించు కుంటూ, పిల్లలకు మెరుగైన విద్యాబోధన అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పిఎంశ్రీ పాఠశాలలో క్రీడల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, యూత్ ఎకో క్లబ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పిఎం శ్రీ పాఠశాలల్లో చదివే పిల్లలకు పరిశ్రమల విజిట్ తీసుకొని వెళ్లాలని, దీనికి సంబంధించి కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అవసరమైన వాహనాలు రవాణా శాఖ అధికారి సహకారంతో ఏర్పాటు చేయాలని అన్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం క్రింద పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్. రామకృష్ణ, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా హాస్పిటల్ లో 50 కుర్చీలు డొనేట్ చేసిన సన్నీ యాదవ్, నాగరాజు యాదవ్

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** గురువారం కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏరియా హాస్పిటల్ లో 50 కుర్చీలు బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో హాస్పిటల్ సూపరిండెంట్ చంద్ర కృష్ణ కి సన్నీ యాదవ్ నాగరాజు యాదవ్ డొనేట్ చేయడం జరిగింది. బలరామ్ యాదవ్ స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారు. కాలనీ లో ఏదైనా సమస్య వచ్చినా వెంటనే మున్సిపల్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నారు. ఇటీవలే వినాయక చవితి, దసరా, బతుకమ్మ సంబరాలు బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. రాబోయే రోజుల్లో కూడా పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రమేష్ యాదవ్, రాజమోహన్ రావు, కృష్ణ యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సిందే

- కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి
- మమ్దానీ విజయం జీర్ణించుకోలేక పోతున్న ట్రంప్



**న్యూయార్క్, నవంబర్ 6 :** న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ విజయం సాధించడాన్ని అధ్యక్షుడు ట్రంప్ జీర్ణించుకోలేక పోతున్నారు. ఎందుకంటే మమ్దానీ ఓటమికి శాయశక్తుల కృషి చేశారు. న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని ట్రంప్ ఆందోళన వ్యక్తంచేశారు. 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను సవాల్ చేసి మరీ విజయం సాధించాడు. విజయం అనంతరం మమ్దానీ చేసిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని, ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని విమర్శించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2024, నవంబర్ 5న ఏర్పడిన తన ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పారు. ఇప్పుడు న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయామని అన్నారు. అయితే తాము దానిని జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో నిర్వహించిన అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు. విజయం అనంతరం మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. నవంబర్ 5, 2024న ఏర్పడిన ప్రభుత్వం సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అయితే ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలాఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ ఛైల్డ్ స్కీమ్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్ట్‌ను మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుందని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీల్లో నిర్వహించిన పోల్‌లోనూ దేశంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రతి 10 మందిలో ఆరుగురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తేలింది. కేవలం మూడులో ఒకవంతు మాత్రమే ప్రస్తుత పాలనపై సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలపై 'బిగ్ బ్యూటిఫుల్' బ్జడెట్ బిల్లు సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు వంటి ట్రంప్ ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపాయనే వాదన వినిపిస్తోంది.

## 38వ రోజుకు చేరుకున్న అమెరికా షట్‌డౌన్

- సంక్షోభంలో లక్షలాది అమెరికన్‌ల జీవితాలు
- 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాల రద్దు



**వాషింగ్టన్, నవంబర్ 6 :** అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. షట్‌డౌన్ సమయంలో ఎలాంటి జీతం లేకుండా పనిచేస్తున్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్ఏ సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజర్ కావడంతో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో విమానాల రాకపోకలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. విమాన సేవల్లో కోత విధించేందుకు సిద్ధమైంది. రద్దీ అత్యధికంగా ఉన్న 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాలను రద్దు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటిం చారు. ఈ మార్పులు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల ర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొ న్నారు. పరిస్థితి మరింత దిగజారితే అదనపు ఆంక్షలు ఉంటాయని మంత్రి వెల్లడించారు. సెనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపె ట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కకపోవడంతో అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ షట్‌డౌన్ కారణంగా అగ్రరాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 7 బిలియన్ డాలర్లకుపైనే అంటే రూ. 62,195 కోట్లు నష్టం వాటిల్లింది. షట్‌డౌన్ ఎత్తివేసి పూర్వ పరిస్థితులు ఏర్పడినా అది తిరిగి పొందలేని నష్టమని నిష్పక్షపాతంగా పనిచేసే కాంగ్రెస్ బ్జడెట్ ఆఫీస్ కొత్త నివేదిక తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలానికి మరింత నష్టం ఏర్పడుతుందని పేర్కొంది. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. సెప్టెంబర్ 30 తర్వాత ప్రభుత్వ బడ్జెట్‌కు అమెరికన్ పార్లమెంట్ ఆమోదం తెలియచేయకపోవడంతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయి. సంక్షేమ కార్యక్రమాలకు తీవ్ర నిధుల కొరత ఏర్పడింది.



## రెండో 'సరోగసీ' బిడ్డపై సమీక్షించనున్న సుప్రీం

**న్యూఢిల్లీ:** రెండో దఫా సరోగసీ ద్వారా బిడ్డ ను కనేందుకు చట్టం అడ్డు తగులుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని పరిశీలించేందుకు సుప్రీంకోర్టు ముందుకొచ్చింది. ఇప్పటికే సాధారణంగా లేదా దత్తత లేదా సరోగసీ ద్వారా భార్యాభర్తలకు ఒక బిడ్డ ఉంటే మరో బిడ్డను సరోగసీ ద్వారా పొందేందు కు చట్టం ఒప్పుకోదు. దీంతో రెండో బిడ్డ నూ సరోగసీ ద్వారా కనేందుకు అవకాశం ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌ను పరిశీ లించేందుకు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం అంగీకారం తెలిపింది. పౌరుల సంతాన భాగ్య హక్కు లను ప్రభుత్వాలు ఏ విధంగా సరోగసీ వంటి చట్టాల ద్వారా అడ్డుకోగలవు? అనే కోణంలో కేసును పరిశీలించాలని ధర్మా సనం నిర్ణయించింది. అయితే జనభారతంగా దేశం మారిన నేపథ్యంలో అధిక సంతానం కట్టడి ఉద్దేశంతోనే ప్రభుత్వాలు ఇలా రెండో సరోగసీ బిడ్డకు అడ్డు చెబుతున్నా యని, ఈ కోణంలో తాము ప్రభుత్వంతో ఏకీభవిస్తున్నామని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు. అయితే పౌరుల వ్యక్తిగత జీవితాలు, తమ వారసుల పుట్టుక నిర్ణయా లపై ప్రభుత్వం జోక్యం చేసుకోజాలదని లాయర్ వాదించారు.

## కంచి ఆలయంలో కలకలం..

### బంగారు, వెండి బల్లుల తాపడాలు మార్చినట్లు ఫిర్యాదు



**కాంచీపురం:** తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో బల్లుల విగ్రహాలకు ఉన్న తాపడాలను మార్చినట్లు ఆరోపణలు రావడం చర్చనీయాంశమైంది. కంచి ఆలయంలోని బంగారు, వెండి బల్లుల విగ్రహాల తాపడాలను మార్చినట్లు ఫిర్యాదు రావడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాంచీపరంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో ప్రస్తుతం పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆలయంలోని పురాతన బంగారు, వెండి బల్లుల తాపడాలను మార్చేసి వాటి స్థానంలో కొత్త తాపడాలను ఏర్పాటుచేశారని శ్రీరంగానికి చెందిన రంగరాజ నరసింహ ఫిర్యాదు చేశారు. దీంతో విగ్రహాల అక్రమ తరలింపు నిషేధ విభాగం పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు. ఈనేపథ్యంలో బుధవారం ఆలయ ఈవో రాజ్యలక్ష్మిని పోలీసులు 8 గంటల పాటు విచారించారు. ఆలయంలోని ఇతర సిబ్బందిని కూడా ప్రశ్నించారు. ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. అవసరమైనప్పుడు విచారణకు రావాలని ఆలయ ఈవో, సిబ్బందిని ఆదేశించిన ట్లు తెలిసింది. 108 దివ్య క్షేత్రాల్లో ఒకటైన కాంచీపురంలోని ఈ ప్రసిద్ధ వరదరాజస్వామి ఆలయంలో బంగారు, వెండి బల్లులు విశిష్టమైనవి. నిత్యం ఈ ఆలయాన్ని దేశం నలుమూ లల నుంచి వచ్చే భక్తులు దర్శించుకుంటారు. ఇక్కడి బంగారు, వెండి బల్లులను తాకితే దోషనివారణ జరుగుతుందని నమ్మకం. దీనికి సంబంధించి ఓ కథ ప్రచారంలో ఉంది. గౌతమ మహర్షి వద్ద ఇద్దరు శిష్యులు ఉండేవారు. వాళ్లో రోజు నీళ్ల కోసం నదీ తీరానికి వెళ్లారు. తీసుకెళ్లిన కుండలో బల్లి పడిన సంగతి వారు గుర్తించలేదు. కానీ, గౌతమ మహర్షి గమనించారు. ఆ నిర్లక్ష్యాన్ని సహించలేక వాళ్లని బల్లులుగా మారిపొమ్మని శపించారు. శిష్యులు శాపవిముక్తి కోసం ప్రార్థించగా.. కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో వారికి విముక్తి లభిస్తుందని శాపవిమోచనం చెప్పారు. దాంతో వాళ్లు బల్లుల రూపంలో పెరుమాళ్ ఆలయంలోనే ఉంటూ స్వామివారిని ప్రార్థించసాగారు. కొన్నాళ్లకు వారికి శాపవిమోచనం కలిగింది. ఆ సమయంలో సూర్యచంద్రులు సాక్ష్యంగా ఉన్నారు. శాపవిమోచనం కలిగిన శిష్యులు ఇప్పటికీ బంగారు, వెండి బల్లుల రూపంలో భక్తులకు దోష నివారణ కలిగిస్తున్నారు. బల్లుల పక్కన సూర్యచంద్రుల చిత్రాలుంటా యి. బంగారం సూర్యుడికి, వెండి చంద్రుడికి ప్రతీకలు. సరస్వతీదేవీ నుంచి శాప విముక్తి పొందిన ఇంద్రుడు పెరుమా ళ్ ఆలయంలో బల్లి బొమ్మలను ప్రతిష్టించినట్టు మరో కథనం ఉంది. కంచి ఆలయంలోని ఈ బల్లి బొమ్మలను తాకినట్లయితే శరీరం మీద బల్లి పడటం వల్ల కలిగే దోషాలు తొలగుతా యని, అలాగే తెలిసో తెలియకో చేసిన పాపాలు నశిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. కంచిలో అనేక ఆలయాలు ఉన్నప్పటికీ వరదరాజ పెరుమాళ్ ఆలయం మరింత విశిష్టమైంది. ఇది పెరుమాళ్



## నవీన్ యాదవ్ గెలుపు కోసం బిసి సంఘం నేతల ప్రచారం

### భేరి రామచందర్ యాదవ్, బండి రామకృష్ణ గౌడ్

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** శేరిలింగంపల్లి జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం వ్యూహాత్మకంగా బి సి సంఘాలు ఏకమై ఆయనకు మద్దతుగా ఎర్ర గడ్డ డివిజన్ లోని నేతాజీ నగర్ లో ప్రచారం చేసారు. యువకుడు, విద్యావంతుడు. ముఖ్యంగా సుమారు ఇరవై సంవత్సరాలు గా జూబ్లీహిల్స్ ప్రాంతం లోని ప్రజలకి సుపరిచితుడు సేవా తత్పరుడు, బి.సి ముద్దు బిడ్డ నవీన్ యాదవ్ గెలుపు కోసం బిసిఓలు అంతా ఏకమై తమ ఓటు ను హస్తం గుర్తు కి వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటి కీ, వీధి వీధి లో ఉన్న షాపులలో ఉన్న ఓటరుల ను ప్రసన్నం చేసుకుని పాంప్లిమెంట్ లు పంచుతూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి డబ్బు కొట్టు హరిబాబు యాదవ్, పాములేటి యాదవ్, గొర్రెల మేకల పెంపకం దార్ల సహకార సంఘాల వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, సినిమా ఆర్టిస్ట్ లక్ష్మినారాయణ యాదవ్, బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

## నగ్నంగా మహిళ మొండెం లభ్యం..

### కలకలం సృష్టించిన ఘటన



**నోయిడా :** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒక భయానక ఘటన వెలుగుచూసింది. నోయిడాలో సెక్టర్ 108 పరిధిలో ఒక కాలువలో నగ్నంగా ఉన్న మహిళ మొండెం లభ్యమైంది. చేతులకు గాయాలు కనిపించాయి. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నారు. అది ఎవరి మృతదేహమో, అది అక్కడకు ఎలా వచ్చిందో తెలుసుకునేందుకు సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నారు.

## నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం..

### 16 మందికి గాయాలు



**నెల్లూరు :** నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం మోచర్ల జాతీయ రహదారిపై ప్రమాదం చోటు చేసుకుంది. ఆటో-కారు ఢీకొన్న ఘటనలో 16 మందికి గాయాలయ్యాయి. పెట్రోల్ బంకు నుంచి జాతీయ రహదారిపైకి వచ్చిన ఆటోను ఆ దిశగా వచ్చిన కారు ఢీ కొట్టింది. ఆటోలోని 13 మంది, కారులోని ముగ్గురు గాయపడినట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను ఉలవపాడు, కావలి ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులను కరేడు పంచాయతీ అలగాయిపాలెం ఎస్సీ కాలనీ వాసులుగా గుర్తించారు. రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన పర్యటనకు వచ్చి వెళ్తుండగా గాయపడటం బాధాకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత నష్టాల బాటపట్టాయి. ముఖ్యంగా మెటల్, పవర్, రియాల్టీ, మీడియా రంగాల్లో అమ్మకాల కారణంగా సూచీలు ఒత్తిడి ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ 140 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 87 పాయింట్ల మేర క్షీణించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద కొనసాగతుండగా.. బంగారం ఔన్సు మళ్లీ 4వేల డాలర్ల మార్కు ఎగువన ట్రేడవుతోంది. ఈ ఉదయం సూచీ 83,516.69 పాయింట్ల (క్రితం ముగింపు 83,459.15) వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,237.65 - 83,846.35 మధ్య కదలాడిన సూచీ.. చివరకు 148.14 పాయింట్లు నష్టపోయి 83,311.01 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 87.95 పాయింట్లు నష్టపోయి 25,509.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.61గా ఉంది. సెన్సెక్స్ 30లో పవర్‌గ్రిడ్, ఎటెర్నల్, బీఈఎల్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఏషియన్ పెయింట్స్, రిలయన్స్, మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, మారుతీ షేర్లు లాభపడ్డాయి.




## నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై
# బ్యాంక్ యూనియన్ల ఫైర్



**దిల్లీ:** ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ అంశంపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలను బ్యాంకు యూనియన్లు తీవ్రంగా ఖండించాయి. దేశానికి ప్రభుత్వరంగ బ్యాంకులు ఎంతోసేవ చేస్తున్నాయని, అలాంటి బ్యాంకులను ప్రైవేటీకరించా లన్న ఉద్దేశాలు మానుకోవాలని హిత వుపలికాయి. మూలధన సాయం అం దించి బ్యాంకులను బలోపేతం చేయా లని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 9 ట్రేడ్ యూనియన్లతో కూడిన యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన కింద 90 శాతం ఖాతాలు ప్రభుత్వరంగ బ్యాంకుల్లోనే తెరుచుకు న్నాయని యూఎఫ్‌బీయూ గుర్తుచేసింది. ప్రాధాన్యతా రంగాలకు, ప్రభుత్వ పథకాలు ఈ బ్యాంకుల ద్వారానే అందుతున్నాయని తెలిపింది. గ్రామీణ స్థాయిలో బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక అక్షరాస్యత ప్రభుత్వరంగ బ్యాంకులతోనే సాధ్యమైందని పేర్కొంది. దేశ బ్యాంకింగ్ వ్యవస్థ ఇంతటి పటిష్ఠంగా ఉండడానికీ పీఎస్‌బీలే కారణమంది. అలాంటి పీఎస్‌బీలను ప్రైవేటీకరిస్తే జాతి ప్రయోజనాలకు విఘాతం కలుతుందని పేర్కొంది. ఉద్యోగ భద్రతతో పాటు, ప్రజల సొమ్ముకూ భద్రత ఉండబోదని తెలిపింది. ప్రైవేటీకరణ వల్ల కార్పొరేట్ల కే తప్ప ప్రజలకు ప్రయోజనం ఉండబోదనని తెలిపింది. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించబోమని ప్రభుత్వం నుంచి హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. మూలధనం, టెక్నాలజీ ఆధునికీకరణ, పారదర్శక పాలన ద్వారా బ్యాంకులను బలోపేతం చేయాలని కోరింది. డిపాజిటర్లు, ఉద్యోగులు, సాధారణ పౌరులపై ప్రభావం చూపే ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకోవడానికైనా ముందు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడంతో పాటు పార్లమెంట్ వేదికగానూ చర్చ జరగాలని యూఎఫ్‌బీయూ సూచించింది. జాతీయాకరణకంటే ముందు బ్యాంకులు పారిశ్రామిక వేత్తలు, పెద్ద పెద్ద వ్యాపార సంస్థలకు మాత్రమే సేవలందించిన విషయాన్ని యూఎఫ్‌బీయూ గుర్తుచేసింది. ప్రైవేటీకరణ తర్వాతే రైతులు, చిన్న వ్యాపారులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలకు, గ్రామీణ ప్రాంత రైతులకు రుణాలు లభిస్తున్నా యంది. ప్రభుత్వరంగ బ్యాంకులు లక్షలాది గ్రామాలకు విస్తరించగా.. ప్రైవేటు బ్యాంకులు గ్రామీణ స్థాయిలో నామమాత్రంగానే సేవలందిస్తున్నాయని గుర్తుచేసింది. ఆర్థికమాంద్యం, కొవిడ్ వంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వరంగ బ్యాంకులు దేశానికి వెన్నుదన్నుగా నిలిచాయని పేర్కొంది.

### నిర్మలా సీతారామన్ ఏమన్నారు?

ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించడం వల్ల ఆర్థిక సంఘటితానికి, జాతీయ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందన్న ఆందోళనలు సరికాదని ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పేర్కొన్నారు. 1969లో జరిగిన బ్యాంకుల జాతీయాకరణ వల్ల అనుకున్న ఫలితాలు రాలేదన్నారు. "బ్యాంకుల జాతీయాకరణ వల్ల ప్రాధాన్యతా రంగాలకు, ప్రభుత్వ పథకాలకు సహాయం చేయగలిగాం. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రొఫెషనల్‌గా ఉండలేకపోయాయి. జాతీయాకరణ జరిగిన 50 ఏళ్ల తర్వాత కూడా అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయాయి. ప్రైవేటీకరణ వల్ల బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరి దగ్గరకూ తీసుకెళ్లలేమన్నది తప్పు" అని బ్యాంక్ యూనివర్సిటీ ఆఫ్ దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.



# యువతకు మీరు రోల్ మోడల్..
## మహిళల జట్టుతో రాష్ట్రపతి ముర్ము

**దిల్లీ:** తొలిసారి వన్డే ప్రపంచకప్ సాధించిన భారత మహిళా క్రికెటర్లు గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిశారు. నేడు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన టీమ్‌ఇండియా సభ్యులు ప్రథమ పౌరురాలితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రపంచకప్‌తో సరికొత్త చరిత్ర సృష్టించిన అమ్మాయిలను ద్రౌపదీ ముర్ము అభినందించారు. యువ తరానికి ముఖ్యంగా బాలికలకు రోల్ మోడల్ నిలిచారని ప్రశంసించారు. "మన అమ్మాయిల జట్టు భారత మహిళా క్రికెట్‌ను భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని విశ్వసిస్తున్నా. క్రికెట్ ప్రయాణంలో మీరు ఎన్నో కఠిన సవాళ్లను ఎదుర్కొని ఉంటారు. అవన్నీ దాటుకుని ఇప్పుడు ఈ స్థాయికి రావడం ఆనందంగా ఉంది. మీరు సాధించిన ఈ విజయాన్ని కోట్లాది మంది భారతీయులు వేడుకగా చేసుకున్నారు. ఈ జట్టు భారత వైవిధ్యతలను ప్రతిబింబిస్తోంది. విభిన్న ప్రాంతాలు.. భిన్న పరిస్థితులు.. విభిన్న సామాజిక నేపథ్యాలు ఉన్న వారంతా ఒక జట్టుగా సమష్టి విజయం సాధించారు. రాబోయే తరాలకు మీరంతా స్ఫూర్తిదాయకంగా నిలిచారు" అని రాష్ట్రపతి ప్రశంసించారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులంతా సంతకాలు చేసిన జెర్సీని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ రాష్ట్రపతికి బహూకరించింది. భారత మహిళల జట్టు సభ్యులు, ప్రధాన కోచ్ అమోల్ మజుందార్ బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వారిని ప్రధాని అభినందించారు. టోర్నీలో మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన తర్వాత భారత జట్టు పుంజుకున్న తీరును ఆయన మెచ్చుకున్నారు. ఫిట్ ఇండియా సందేశాన్ని జనాల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రధాని క్రికెటర్లను కోరారు. ఊబకాయ సమస్య పెరిగిపోతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలకు వెళ్లి క్రీడలను ఎంచుకునేలా యువతకు ప్రోత్సాహాన్నివ్వాలని మోదీ సూచించారు.

## నాలుగో టీ20లో
# భారత్ ఘన విజయం



ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ కోల్పోయిన భారత జట్టు పొట్టి సిరీస్‌లో ముందంజ వేసింది. కీలకమైన నాలుగో టీ20లో సమిష్టి ప్రదర్శనతో ఆతిథ్య జట్టును చిత్తుగా ఓడించింది. శుభ్‌మన్ గిల్ (46) సాధికారిక ఇన్నింగ్స్‌కు అక్షర్ పటేల్(21 నాటౌట్ 2-20) ఆల్‌రౌండ్ షో తోడవ్వగా ఆసీస్‌ను 48 పరుగుల తేడాతో మట్టికరిపించింది. లక్ష్య ఛేదనలో ఆరంభం నుంచి తడబడిన కంగారూ టీమ్.. సుందర్ (3-3) విజృంభణతో 119కే ఆలౌటయ్యింది. భారీ విజయాన్ని అందుకున్న టీమిండియా ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. పేస్, బౌన్సీ పిచ్‌లతో ప్రత్యర్థులను బోల్తా కొట్టించే ఆస్ట్రేలియాను స్పిన్ అస్త్రంతో దెబ్బకొట్టింది భారత జట్టు. సిరీస్‌లో కీలకమైన నాలుగో టీ20లో భారీ స్కోర్‌తో కంగారూలకు పరీక్ష పెట్టిన టీమిండియా.. ఆ తర్వాత బంతితో చెలరేగింది. టాపార్డర్ శుభారంభం ఇచ్చినా.. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు అక్షర్ పటేల్(2-20), వాషింగ్టన్ సుందర్(3-3)లు తిప్పేయగా ఆతిథ్య జట్టు బ్యాటర్లు వరుసగా డగౌట్ చేరారు. పవర్ హిట్టర్ స్టోయినిస్(17)ను సుందర్ ఎల్బీగా వెనక్కి పంపగా ఆసీస్ ఓటమి ఖాయమైంది. భారత్ నిర్దేశించిన 168 పరుగుల భారీ ఛేదనలో ఆస్ట్రేలియా కు ఆదిలోనే అక్షర్ పటేల్ షాకిచ్చాడు. దంచికొడుతున్న డేంజరస్ ఓపెనర్ మాథ్యూ షార్ట్(25)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. దాంతో.. పరుగలు వద్ద ఆతిథ్య జట్టు తొలి వికెట్ కోల్పోయింది. మొదట అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో రివ్యూ తీసకొని టీమిండియా అతడి వికెట్ సాధించింది. ఆతర్వాత వచ్చిన జోష్ ఇంగ్లిస్(10) బుమ్రా ఓవర్లో రెండు బౌండరీలు బాదాడు. దాంతో.. పవర్ ప్లేలో వికెట్ నష్టానికి ఆసీస్ 48 పరుగులు చేసింది. ఆ తర్వాతి ఓవర్లోనే ఇంగ్లిస్ అక్షర్ పటేల్ ఓవర్లో బౌల్డ్ కాగా.. దూకుడుగా ఆడుతున్న కంగారూ కెప్టెన్ మిచెల్ మార్ష్(30)ను దూబే ఔట్ చేసి పెద్ద బ్రేకిచ్చాడు. అతడి ఓవర్లో పెద్ద షాట్ ఆడిన మార్ష్ బౌండరీ వద్ద అర్ష్‌దీప్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. 70కే మూడు వికెట్లు పడిన వేళ టిమ్ డేవిడ్(14), ఫిలిప్పే(10)లు జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, వీరిద్దరూ స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. డేంజర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్(2)ను వరుణ్ బౌల్డ్ చేసి మ్యాచ్‌ను టీమిండియా వైపు తిప్పాడు. సుందర్ ఓకే ఓవర్లో స్టోయినిస్(17)ను ఎల్బీగా.. బార్ట్‌లెట్‌ను రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. బుమ్రా ఒక వికెట్ తీయగా.. సుందర్ ఓవర్లో జంపా గిల్ చేతికి చిక్కగా కంగరూ టీమ్ 119కే ఆలౌటయ్యింది. 48 పరుగుల తేడాతో గెలుపొందిన భారత్ సిరీస్‌లో 2-1తో ముందంజ వేసింది.



# మోదీ పతకాల కంటే అథ్లెట్ల కష్టానికే విలువ ఇస్తారు
## భారత స్టార్ షట్లర్ పీవీ సింధు

భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ప్రధాని నరేంద్రమోదీని కొనియాడారు. ఆయన క్రీడాకారులను ఎంతో ప్రోత్సహిస్తారని చెప్పారు. అథ్లెట్లు సాధించిన పతకాల కంటే ఆటకోసం వారు పడిన శ్రమకే ఎక్కువ విలువ ఇస్తారంటూ ఆమె మాట్లాడిన వీడియో మోదీ స్టోరీ ఎక్స్ ఖాతాలో పోస్ట్ అయింది. "మోదీ క్రీడాకారుల శ్రమకు ఎంతో విలువ ఇస్తారు. టోక్యోలో జరిగిన ఒలింపిక్స్‌లో నేను కాంస్యం సాధించాను. ఇంకా ముందుకు వెళ్లలేనందుకు ఎంతో బాధపడ్డాను. పతకం గెలవడమే చాలా పెద్ద విషయమని మోదీ భరోసా ఇస్తుంటారు" అని సింధు వెల్లడించారు. అలాగే టోక్యో ఒలింపిక్స్ తర్వాత ఆ ప్రతిష్ఠాత్మక టోర్నీలో పాల్గొన్న భారత మహిళా హాకీ క్రీడాబృందం మోదీని కలిసింది. మహిళల హాకీ జట్టు త్రుటిలో పతకాన్ని కోల్పోయి, నాలుగో స్థానానికి పరిమితమైంది. దాంతో ఆ జట్టు సభ్యులంతా ఎంతో నిరాశకు గురయ్యారు. ప్రధానితో మాట్లాడిన తర్వాత వారి మూడ్ మొత్తం మారిపోయింది. 'అదేం ఫర్వాలేదు. మీరు అద్భుతంగా ఆడారు' అని వారిని ఓదార్చారు. ఆ హాకీ క్రీడాకారులు బంగారం గెలిచినట్టుగానే వారితో ఆప్యాయంగా మాట్లాడారు. మీపట్ల గర్వంగా ఉందని చెప్పారు" అని మోదీ మాటలను గుర్తుచేసుకున్నారు. ఇలాంటి ప్రశంసలు క్రీడాకారులకు ఎంతో అమూల్యమని కొనియాడారు. అథ్లెట్ల క్రమశిక్షణ, నిబద్ధతకు విలువ ఇవ్వడం గొప్ప విషయమని వ్యాఖ్యానించారు. 2016 ఒలింపిక్స్‌లో రజతం, 2020 ఒలింపిక్స్‌లో కాంస్యం గెలిచిన సింధు.. పారిస్ క్రీడల నుంచి రిక్తహస్తాలతో వెనుదిరిగిన సంగతి తెలిసిందే. ప్రిక్వార్టర్స్‌లో ఓడిపోయింది "గాయాలు లేకపోతే, శారీరకంగా ఫిట్‌గా ఉంటే కచ్చితంగా లాస్ ఏంజిలెస్‌లో పోటీపడతా" అని ఆమె గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే.

## డబ్ల్యూపీఎల్.. ఏఏ ఫ్రాంచైజీలు
# ఎవరెవర్ని రిటైన్ చేసుకున్నాయంటే..




డబ్ల్యూపీఎల్‌కు సంబంధించిన మెగా ఆక్షన్ నవంబర్ 27న జరగనుంది. ఈ నేపథ్యంలో ఆయా ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను ప్రకటించాయి. ఒక్కో ఫ్రాంఛైజీ గరిష్ఠంగా అయిదుగురు క్రీడాకారులను రిటైన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ముగ్గురు భారత, ఇద్దరు విదేశీ క్రికెటర్లుండాలి. దీనికి సంబంధించి అయిదు స్లాబ్‌లున్నాయి. రూ.3.5 కోట్లు, రూ.2.5 కోట్లు, రూ.1.75 కోట్లు, రూ.1 కోటి, రూ.50 లక్షలు. అంటే ఫ్రాంఛైజీలు మొత్తంగా తమ పర్స్‌లో ఉన్న 15 కోట్ల నుంచి 9.25 కోట్లు గరిష్ఠంగా వెచ్చించే అవకాశముంది. ముంబయి ఇండియన్స్ నాట్‌స్కివర్ బ్రంట్(రూ.3.5 కోట్లు), హర్మన్‌ప్రీత్ కౌర్ (2.5 కోట్లు), హేలీ మ్యాథ్యూస్, అమన్‌జ్యోత్ కౌర్, జి.కమిలినిని రిటైన్ చేసుకుంది. ప్రస్తుతం వారి పర్స్‌లో రూ.5.75 కోట్లున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్మృతి మంధాన, రిచా ఘోష్, ఎలిసా పెర్రీ, శ్రెయంకా పాటిల్‌ను రిటైన్ చేసుకుంది. వారి పర్స్‌లో 6.15 కోట్లున్నాయి.

# బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసు..
## సురేశ్ రైనా, ధావన్ ఆస్తులు అటాచ్



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌కు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారానికి సంబంధించి మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప వంటి క్రికెటర్లతోపాటు నటీనటులు సోనూ సూద్, ఊర్వశీ రౌతేలా, మిమి చక్రవర్తి (తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ), అంకుశ్ హజ్రా (బెంగాలీ నటుడు)ను ఈడీ గతంలోనే ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు సంబంధించి మనీలాండరింగ్ కేసును దర్యాప్తు చేస్తోన్న ఈడీ.. ఈ ఇద్దరు మాజీ క్రికెటర్లు అన్ని విషయాలు తెలిసే ప్రమోషన్ కోసం విదేశీ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారని గుర్తించింది. ఈ నేపథ్యంలోనే శిఖర్ ధావన్‌కు చెందిన రూ.4.5కోట్ల స్థిరాస్తిని, సురేశ్‌కు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్‌లను సీజ్ చేసేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద తాత్కాలిక ఉత్వర్వులు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# అనిల్ అంబానీకి మరోసారి ఈడీ సమన్లు




**దిల్లీ:** రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నుంచి మరోసారి సమన్లు జారీ అయ్యాయి. బ్యాంకు మోసం కేసు, మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ విచారించనుంది. నవంబర్ 14న విచారణకు గాను తమ కార్యాలయానికి హాజరుకావాలని ఆదేశించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రుణం ఎగవేత, ఆ నిధుల తరలింపునకు సంబంధించిన మనీలాండరింగ్ ఆరోపణలపై ప్రశ్నించనుంది. రూ.17వేల కోట్ల రుణ మోసాలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అనిల్ అంబానీని ఆగస్టులో ఈడీ విచారించింది. రిలయన్స్ ఇన్‌ఫ్రా సహా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17,000 కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈడీ ఈ చర్యలు చేపట్టింది. మరోవైపు మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఇటీవల గ్రూప్ కంపెనీలకు చెందిన రూ.7,500 కోట్లను ఈడీ అటాచ్ చేసిన వేళ.. మరోసారి సమన్లు జారీ చేసింది.

# 11 నుంచి ఫిజిక్స్‌వాలా ఐపీఓ..

**దిల్లీ:** ప్రముఖ ఎడ్‌టెక్ యూనికార్న్ ఫిజిక్స్‌వాలా పబ్లిక్ ఇష్యూకు సిద్ధమైం ది. రూ.3480 కోట్లు నిధులు సమీకరించేం దుకు నవంబర్ 11న సబ్‌స్క్రిప్షన్‌కు రానుంది. నవంబర్ 13న ముగి యనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 10న బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.103- 109గా నిర్ణయించింది. రూ.31,500 కోట్ల మార్కెట్ విలువతో ఐపీఓకు వస్తోంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా రూ.3100 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ఫ్రెష్ ఇష్యూగా జారీ చేయనున్నారు. రూ.380 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు అలఖ్ పాండే, ప్రతీక్ బూబ్ (చెరో రూ.190 కోట్లు) విక్రయించనున్నారు. ప్రస్తుతం ఇరువురికి కంపెనీలో 40.31 శాతం చొప్పున వాటా ఉంది. పబ్లిక్ ఇష్యూ కోసం ఈ ఏడాది మార్చిలో కాన్ఫిడెన్షియల్ ప్రీ ఫైలింగ్ రూట్‌లో సెబీకి ఫిజిక్స్‌వాలా ముసాయిదా పత్రాలు సమర్పించగా.. జులైలో ఆమోదం లభించింది. తర్వాత అప్‌డేట్ చేసిన డీఆర్‌హెచ్‌పీని కంపెనీ సమర్పించింది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను కొత్త ఆఫ్‌లైన్, హైబ్రిడ్ సెంటర్ల ఏర్పాటుకు రూ.460.5 కోట్లు కంపెనీ వినియోగించనుంది. అలాగే, రూ.548.4 కోట్లను ప్రస్తుతం ఉన్న సెంటర్లకు లీజు చెల్లింపులకు వాడనుంది. ఫిజిక్స్‌వాలా అనుబంధ సంస్థ %శఎశ్రీవఎ% లెర్నింగ్‌లో రూ.47.2 కోట్లు పెట్టుబడులు, కొత్త సెంటర్ల ఏర్పాటు, లీజు చెల్లింపులకు వినియోగించనుంది. ఉత్కర్ష్ క్లాసెస్ అండ్ ఎడ్యుటెక్ సంస్థ లీజు చెల్లింపులకు రూ.33.7 కోట్లు ఖర్చు చేయనుంది. సర్వర్లు, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రూ.200 కోట్లు వెచ్చించనుంది. రూ.710 కోట్లు మార్కెట్ ప్రచారానికి, రూ.26.5 కోట్లు ఉత్కర్ష్ క్లాసెస్‌లో అదనపు వాటా కొనుగోలుకు వినియోగించనుంది. జేఈఈ, నీట్, గేట్, యూపీఎస్సీ వంటి పోటీపరీక్షలకు ప్రిపరేషన్ కోర్సులను ఫిజిక్స్‌వాలా అందిస్తోందది. యూట్యూబ్, వెబ్‌సైట్, యాప్ ద్వారా అప్ స్కిల్లింగ్ ప్రోగ్రామలూ నిర్వహిస్తోంది. ఈ సంస్థకు ఆఫ్‌లైన్ సెంటర్లతో పాటు హైబ్రిడ్ సెంటర్లూ ఉన్నాయి. ఫిజిక్స్‌వాలా-అలఖ్‌పాండే యూట్యూబ్ ఛానెల్‌కు 13.7 మిలియన్ సబ్‌స్క్రైబర్లతో పాటు ఆఫ్‌లైన్‌లో బలమైన ఫుట్‌ప్రింట్ ఉంది. వెస్ట్‌బ్రిడ్జ్ క్యాపిటల్, హార్న్‌బిల్, జీఎస్‌వీ వెంచర్స్ వంటి సంస్థలు ఇందులో పెట్టుబడి పెట్టాయి. 2025 మార్చిలో రూ.243 కోట్ల నికర నష్టాలను కంపెనీ నమోదు చేసింది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ.1131 కోట్లుగా ఉంది. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, జేపీ మోర్గాన్ ఇండియా, గోల్డ్‌మన్ శాక్స్ సెక్యూరిటీస్, యాక్సిస్ క్యాపిటల్ సంస్థలు ఈ పబ్లిక్ ఆఫర్‌ను నిర్వహిస్తున్నాయి. నవంబర్ 18న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఫిజిక్స్‌వాలా ఎంట్రీ ఇవ్వనుంది.

రాజముద్ర www.rajamudranews.com ప్రతి అక్షరం - ప్రజల కోసం తెలుగు దిన పత్రిక



# ఎస్ఎస్ఎంబి 29 మూవీపై వీడిన ఉత్కంఠ

## 15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి



ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్నఎస్ఎస్ఎంబి 29 గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను జియో హాట్‌స్టార్ ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో ఎస్ఎస్ఎంబి 29 ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.

## షారుక్ ఖాన్ సినిమాను రిజెక్ట్ చేశా

నేను ఏ నిర్ణయాన్ని అయినా నిర్భయంగా చెప్పే టైప్.. అందుకే స్విమ్‌సూట్ వేసుకోవడం ఇష్టం లేక స్టార్ హీరో సినిమాను రిజెక్ట్ చేశానంటూ చెప్పుకొచ్చింది బాలీవుడ్ నటి రవీనా టాండన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బ్యూటీ తన కెరీర్‌లో ఎదురైన సంఘనటల గురించి అభిమానులతో పంచుకుంది. 'షారుక్ ఖాన్ హీరోగా 1993లో వచ్చిన 'డర్' చిత్రంలో మొదట నాకే అవకాశం వచ్చింది. అయితే అందులో కొన్ని సీన్స్ నాకు అన్‌కంఫర్ట్‌గా అనిపించాయి. అలాగే కాస్ట్యూమ్స్ కూడా నాకు నచ్చలేదు. స్విమ్‌సూట్ ధరించాలని చెప్పారు. అది చాలా చిన్న సీన్ అయినప్పటికీ నాకు నచ్చలేదు. దీంతో ఆ సినిమాను నేను రిజెక్ట్ చేశాను. ఇక ఫైనల్‌గా ఆ పాత్ర జూహీచావ్లాకు వెళ్లింది. ఆ అయితే.. ఆ సినిమాలో షారుక్, జూహీ కెమిస్ట్రీ అందరినీ ఆకట్టుకుంది' అంటూ చెప్పుకొచ్చింది రవీనా టాండన్.




# అఖండ2పై ఆసక్తికర పోస్ట్

## మూవీలో శంకర్ మహదేవ్, కైలాశ్ ఖేర్ పాటలు

తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి అఖండ 2. బాలకృష్ణ , బోయపాటి శీను కాంబోలో వస్తోన్న ఈ సీక్వెల్ ప్రాజెక్ట్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. అఖండ ఫస్ట్ పార్ట్‌లో మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బీజీఎం ఏ రేంజ్‌లో సినిమాకు హైలెట్‌గా నిలిచిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక సీక్వెల్ ప్రాజెక్ట్‌లో అంతకుమించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. కాగా మూవీ అండ్ మ్యూజిక్ లవర్స్‌కు థ్రిల్ అందించే అదిరిపోయే వార్త ఒకటి ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లెజెండరీ సింగర్స్‌లో టాప్‌లో ఉంటారు శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్. ఈ ఇద్దరు సింగర్స్ పాటలు దేశమంతా ఎక్కడో ఒకచోట మార్మోగుతుంటాయని తెలిసిందే. అఖండ 2 కోసం ఈ ఇద్దరు కలిసి పనిచేయబోతున్నారన్న వార్త హైప్ పెంచేస్తుంది. నవంబర్ 7న అఖండ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమోను ప్రకటించనున్నారని తెలిసిందే. నవంబర్ 9న ఫుల్ ట్రాక్‌ను లాంచ్ చేయనున్నారు. ఈ పాటను శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ పాడినట్టు థమన్ ప్రకటించడంతో ఓ వైపు పాటతోపాటు మరో సినిమాపై కూడా అంచనాలు పెరిగిపోతున్నాయి. ఇక ఈ ఇద్దరి వాయిస్‌తో థియేటర్లలో స్పీకర్లు బద్దలు ఖాయమైపోయినట్టేనని అంటున్నారు సినీ జనాలు.

# తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన కుంభమేళా మోనాలిసా



సోషల్ మీడియా వచ్చాక చాలామంది ఫేమస్ అవుతున్నారు. తమ టాలెంట్‌తో ముందుకు సాగుతున్నారు. . మహాకుంభమేళాలో దేవుడిని దర్శించుకొని రాకుండా కొంతమంది యూట్యూబర్స్ ఒక పూసలు అమ్మే అమ్మాయిని వీడియోలు తీసి సోషల్ మీడియా సెన్సేషన్ గా మార్చారు. ఆమె మోనాలిసా. కలువ రేకుల్లాంటి కళ్లు.. హీరోయిన్ ను మించిన అందం అంటూ మోనాలసాను ఆకాశానికి ఎత్తారు. ఇక ఆ వీడియోలు వైరల్ గా మారి మోనాలిసా సెలబ్రిటీగా మారడమే కాకుండా హీరోయిన్ గా కూడా ఛాన్స్ దక్కించుకుంది.ఇప్పటికే బాలీవుడ్ డైరెక్టర్ ఆమెను హీరోయిన్ గా చేస్తానని మాట ఇచ్చి తప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా మొదలు కాకముందే ఆగిపోయింది. ఇక ఇప్పుడు మోనాలిసా టాలీవుడ్ కు ఎంట్రీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా పూజా కార్యక్రమాలతో మొదలయ్యింది. ఇట్స్ ఓకే గురు, క్రష్ లాంటి సినిమాలతో తెలుగుతెరకు పరిచయమైన హీరో సాయి చరణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం లైఫ్. శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంగమాంబ మూవీస్ బ్యానర్ పై అంజయ్య విరిగినేని, ఉష విరిగినేనిలు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో సాయి చరణ్ సరసన మోనాలిసా హీరోయిన్ గా నటిస్తోంది. మంచి కథతో తెరకెక్కుతున్న చిత్రమని, పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కు సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా కొద్దిగా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా మోనాలిసాను తెలుగులో ఆపడం ఎవరితరం కాదు. మరి ఈ పూసలు అమ్ముకొనే పిల్ల తెలుగు హీరోయిన్ గా సెట్ అవుతుందా లేదా అనేది చూడాలి.

# బాక్సాఫీస్ వార్ అన్నది మీడియా సృష్టి

## ఏ సినిమాకు ఏదీ పోటీ కాదన్న అడవి శేష్

బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన పదం అని నటుడు అడివి శేష్ తన అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన డెకాయిట్ మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇదే తేదీన యశ్ నటిస్తోన్న టాక్సిక్ కూడా విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ వార్ తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా దీనిపై అడివిశేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. టాక్సిక్ సినిమాకు మేం భయపడడం లేదు. నేను ఎప్పుడూ సైలెంట్‌గా వచ్చి హిట్‌ను సొంతం చేసుకుంటాను. ప్రేక్షకులు కనీసం ఊహించని చోట వాళ్లను ఆశ్చర్యపరచడం నా అలవాటు. ఇక ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్‌లు సొంతం చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2018లో యశ్ నటించిన కేజీఎఫ్ షారుక్ జీరో ఒకేసారి విడుదలయ్యాయి. రెండూ ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు కూడా అంతే మా రెండు చిత్రాలు హిట్ అవుతాయని నాకు నమ్మకం ఉందన్నారు. రెండు సినిమాలు ఒకేరోజు ప్రేక్షకుల ముందుకు వస్తే వాటిలో ఒకటి ఫ్లాప్ అవుతుందనేది పూర్తిగా అసత్యం. ప్రేక్షకులే విజేతను నిర్ణయిస్తారు. లగాన్, గదర్: ఏక్ ప్రేమ్ కథ ఒకేసారి వచ్చి రెండూ బ్లాక్‌బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన ఒక పదమంతే. దాన్ని ప్రేక్షకులు పట్టించుకోరు. కథ బాగుంటే అది ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుంది. ఆ వారాంతంలో ఏదైనా పండగ వస్తే అప్పుడు మరింత సందడి నెలకొంటుందని అడివి శేష్ చెప్పారు.





# కేజీఎఫ్ ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూత

శాండల్‌వుడ్‌లో విషాదం నెలకొంది. కన్నడ నటుడు, కేజీఎఫ్ ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కన్నడ సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. హరీశ్ రాయ్ తన సుదీర్ఘ నట జీవితంలో ఎన్నో సినిమాల్లో తనదైన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. ఓం (1995) సినిమాలో డాన్ రాయ్‌గా, కేజీఎఫ్ సిరీస్‌లో ఖాసిం చాచా గా ఆయన చేసిన పాత్రలు ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాయి. మూడేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో హరీశ్ రాయ్ తన అనారోగ్య పరిస్థితిని వెల్లడించారు. ఆర్థిక సాయం చేయాలని ఆయన సినీ ప్రముఖులను కోరగా, పలువురు హీరోలు స్పందించి సహాయం అందించారు. కేజీఎఫ్‌లో హరీశ్ రాయ్ గడ్డం పెంచడానికి కూడా ఒక కారణం ఉంది. ఆ టైంలో అతడు క్యాన్సర్‌తో బాధ పడుతుండగా.. క్యాన్సర్ వలన గొంతు వాచిపోయింది. అది కనపడకుండా ఉండేందుకు గడ్డం పెంచానంటూ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చాడు.

# గాయని చిన్మయిపై అసభ్య ట్రోల్స్



ప్రముఖ సినీ గాయని చిన్మయి శ్రీపాద మరోసారి సోషల్ మీడియాలో ట్రోలింగ్ బారిన పడింది. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆమె హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లింది. చిన్మయి చేసిన ఫిర్యాదు ప్రకారం సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు చాటింగ్ ద్వారా తనను ఉద్దేశిస్తూ రాయడానికి వీలు లేని అసభ్య పదాలతో వేధిస్తున్నారు. తాను సాధారణంగా ట్రోలింగ్‌ను పట్టించుకోనప్పటికీ, ఈసారి ట్రోలర్స్ తన పిల్లలను కూడా ట్రోలింగ్‌లోకి లాగి, వారు చనిపోవాలని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యానించడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ముఖ్యంగా, మంగళసూత్రం ధరించడం గురించి తన భర్త, నటుడు రాహుల్ రవీంద్రన్ ఇటీవల చేసిన కామెంట్స్‌పై ఒక యువకుడు అసభ్యంగా ట్రోల్ చేయడాన్ని చిన్మయి పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే చిన్మయి ఫిర్యాదుపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ తక్షణమే స్పందించారు. ఈ విషయంపై వెంటనే స్పందించాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులతో పాటు హైదారాబాద్ పోలీసులను ఆదేశించాడు. సింగర్ చిన్మయి భర్త, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ప్రస్తుతం తన తాజా చిత్రం ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఒక మీడియా ఇంటర్వ్యూలో మంగళసూత్రం గురించి మాట్లాడుతూ, 'మంగళసూత్రం ధరించాలా? వద్దా? అనేది పూర్తిగా తన భార్య చిన్మయి నిర్ణయం అని. ఆ విషయంలో ఆమెను తాను బలవంతం చేయను అని వ్యాఖ్యానించారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com